ప్రజాశక్తి

శుక్రవారం 29 మార్చి 2024 8 పేజీలు

ప్రకాశం బాపట్ల





తప్పుడు వార్తలు ప్రచారం చేస్తే

చట్టపరమైన చర్యలు

- ఎస్‌పి పి.పరమేశ్వరరెడ్డి
- వ్యక్తిగత దూషణలు, ట్రోలింగ్స్‌పై ప్రత్యేక నిఘా



ఎస్‌పి పి.పరమేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

త్వరలో జరగబోనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత దూషణలు, ట్రోలింగ్స్, తప్పుడు వార్తల ప్రచారాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్‌పి పి.పరమేశ్వరరెడ్డి హెచ్చరించారు. గురువారం నాడు మీడియాకు వివరాలు వెల్లడించారు. సరైన సమాచారం లేకుండా ప్రజలను తప్పుదోవ పట్టించేలా నిరాధార, వాస్తవ దూర మైన పోస్టు/వీడియోలు/వార్తలు సామాజిక మాధ్యమాల్లో ఉంచినా వారిపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. వాట్సాప్/ టెలిగ్రామ్/ ఫేస్ బుక్, ఇన్‌స్టాగ్రామ్/ట్విటర్ (ఎక్స్), ఇతర గ్రూపుల్లో ఎవరైనా ఏదైనా అనాలోచిత /తప్పుడు సమాచారం/ బెదిరింపులకు పాల్పడే పోస్ట్ చేయబడితే అందుకు పూర్తి బాధ్యత గ్రూప్ అడ్మినే వహించాల్సి ఉంటుందన్నారు. గ్రూప్‌లో యాడ్ చేసే ప్రతి సభ్యుడు తప్పకుండా అడ్మిన్‌కి తెలిసి ఉండాలని, ఎవరైనా సభ్యులు అభ్యంతకరంగా ప్రవర్తిస్తే వెంటనే గ్రూప్ నుండి తొలగించాలన్నారు. అభ్యంతకర, ఫేక్ న్యూస్, వదంతులపై స్థానిక పోలీసులకు ▶ 3లో

షేర్ చేయకూడని అంశాలు

- దేశ భద్రతకు ముప్పు కలిగించేవి..
- కుల, మత, వర్గ, రాజకీయ విద్వేషాలు రెచ్చగొట్టేవి..
- తప్పుడు సమాచారం, అసభ్యకర, అభ్యంతర, నేరపూరితమైన బెదిరింపులకు పాల్పడేవి..
- వ్యక్తిగత పరపతి మరియు మనోభావాలు దెబ్బతీసే విధంగా మార్ఫింగ్ చేసిన ఫోటోలు/వీడియోలు..
- ప్రజలను తప్పుదారి పట్టించే సమాచారం ఇతరులకు ఎట్టి పరిస్థితిలో షేర్ చేయకూడదు..

పెళ్లింట మృత్యుఘోష

- ముగ్గురిని బలిగొన్న కారు డ్రైవర్ నిద్రమత్తు..
- మృతుల్లో పెళ్లికుమార్తె తల్లి కూడా..
- చిన్నారితో పాటు మరో ఇద్దరికి తీవ్రగాయాలు
- వివాహానికి వెళ్లి వస్తుండగా.. తూర్పునాయుడుపాలెం వద్ద ప్రమాదం..





ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

మృతదేహాలను తరలిస్తున్న హైవే సిబ్బంది

ప్రజాశక్తి-టంగుటూరు

కొద్దిసేపటి క్రితం వరకు వివాహ వేడుకల్లో సంతోషంగా గడిపిన పెళ్లికుమార్తె కుటుంబంలో రోడ్డు ప్రమాదం విషాదం నింపింది. డ్రైవర్ నిద్రమత్తు కారణంగా కారు బోల్తా పడి.. ముగ్గురు ప్రాణాలను బలిగొంది. మృతులు ముగ్గురూ మహిళలే.. వీరిలో పెళ్లి కుమార్తె తల్లి కూడా ఉన్నారు. ఈ ప్రమాదంలో ఓ చిన్నారితో పాటు మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన టంగుటూరు మండలం, తూర్పునాయుడుపాలెం జాతీయరహదారి ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద గురువారం ఉదయం జరిగింది.

ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని కందుకూరు పట్టణం, గుర్రంవారిపాలెంకు చెందిన రాయని అరుణ కుమార్తెకు తెలంగాణ రాష్ట్రం పాల్వంచకు చెందిన యువకుడితో వివాహం బుధవారం రాత్రి భద్రాచలంలో వైభవంగా జరిగింది. పెళ్లికుమార్తె తల్లి రాయని అరుణ(50)తో పాటు కుటుంబ సభ్యులందరూ పెళ్లి వేడుకలో ఎంతో సందడిగా బంధుమిత్రులతో సరదాగా గడిపారు. అనంతరం పెళ్లి వారు అంతా వెనుక బస్సులో వస్తుండగా పెళ్లి కుమార్తె తల్లి రాయని అరుణ కందుకూరులో ఇంటి వద్ద పెళ్లి పనులు చూసుకునే నిమిత్తం కుమారుడు, బంధువులతో కలిసి బుధవారం అర్ధరాత్రి ▶ 3లో

సిఏఏ అమలు యత్నాలను

ప్రతిఘటిద్దాం

- 30న జరిగే నిరసన ప్రదర్శనను జయప్రదం చేయాలి
- వామపక్ష పార్టీల నేతల పిలుపు



నిరసన ప్రదర్శన కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాజ్యాంగ స్ఫూర్తికి తిలోదకాలిస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెచ్చిన సిఏఏ అమలు ప్రయత్నాలను ప్రతి ఒక్కరూ ప్రతిఘటించాలని, నిరంకుశ చట్టాన్ని ఖండిస్తూ ఈ నెల 30న ఒంగోలులో జరిగే నిరసన ప్రదర్శనను జయప్రదం చేయాలని వామపక్షాలు, కాంగ్రెస్ పార్టీ, లోక్‌సత్తా పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం పౌరసత్వ సవరణ చట్టం (సిఏఏ) అమల కోసం నిబంధనలు ప్రకటించటాన్ని వామపక్ష పార్టీలు, లౌకికవాద పార్టీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయన్నారు. రాజ్యాంగ విరుద్ధం, దేశ సమైక్యతకు ప్రమాదకరమైన, ముస్లిం మైనార్టీలను లక్ష్యం చేసుకుని ప్రకటించిన సీఏఏ నిబంధనలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ చట్టాన్ని ప్రతిఘటించేందుకు వామపక్ష, లౌకిక పార్టీలు, సంస్థలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేదీన పాత కూరగాయల మార్కెట్ వద్ద ఉన్న మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ విగ్రహం వద్ద నుండి కలెక్టరేట్ వరకు నిర్వహించే ప్రదర్శనలో ప్రజలు, ప్రజాతంత్ర వాదులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 2019లో చేసిన పౌరసత్వ సవరణ చట్టం దేశంలోని ప్రజలను మతాల వారీగా విడగొడుతుందన్నారు. కుల,మత, ప్రాంతీయ, భాషా భేదాలకు అతీతంగా దేశంలో పౌరులు అందరూ చట్టం ముందు సమానమేనని చెబుతున్న భారత రాజ్యాంగానికి విరుద్ధంగా ఈ చట్టం ముస్లిం ప్రజానీకం పట్ల తీవ్రమైన వివక్షను ప్రదర్శిస్తోందన్నారు. సిఏఏ చట్టం పట్ల దేశవ్యాప్తంగా ప్రజల నుంచి తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తమవుతోందన్నారు. ఈ నెల 30న ఒంగోలులో జరిగే ప్రజా ప్రదర్శన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ రాజ్యసభ సభ్యులు సయ్యద్ అజిత్ పాషా, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి షేక్ సైదా, లోక్‌సత్తా పార్టీ నాయకులు ఎస్‌కెఎండి రఫీ అహ్మద్ ప్రసంగించారు. కార్యక్రమంలో సిపిఎం ఒంగోలు నగర కార్యదర్శి జి.రమేష్, సిపిఐ నాయకులు సయ్యద్ సర్దార్, సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి పివిఆర్ చౌదరి, ఇన్సాఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంఏ సలార్ పాల్గొన్నారు.

కంటైనర్‌లో రూ.56 లక్షలు

- స్వాధీనం చేసుకున్న పోలీసులు
- ట్రెజరీకి పంపుతామని వెల్లడి



రూ.56 లక్షలు స్వాధీనం చేసుకుంటున్న పోలీసులు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

టిడిపి బాపట్ల అభ్యర్థి నరేంద్రవర్మకు చెందిన రొయ్యల కంపెనీకి చెందిన కంటైనర్‌లో వస్తున్న రూ.56 లక్షల నగదును పోలీసులు గురువారం చీరాలలో స్వాధీనం చేసుకున్నారు. భీమవరం నుంచి నిజాంపట్నం మీదుగా చీరాల మండలం, కావూరివారిపాలెం వద్ద ఉన్న రొయ్యల కంపెనీకి భారీ ఎత్తున నగదు వస్తున్నట్లు అందిన సమాచారం మేరకు చీరాల డిఎస్‌పి బేతపూడి ప్రసాద్ నేతృత్వంలో పోలీసులు సదరు కంటైనర్‌ను కంపెనీ వద్ద ఆపి తనిఖీ చేశారు. రూ.56 లక్షల మేరకు నగదు ఉన్న నేపథ్యంలో ఎన్నికల విధుల్లో ఉన్న ఫ్లయింగ్ స్క్వాడ్‌కు సదరు నగదును అప్పజెప్పారు. తమ కంపెనీ జీతాల కోసం సదరు నగదు తెప్పించడం జరిగిందని కంపెనీ యాజమాన్యం పోలీసులకు తెలిపింది. సరైన ఆధారాలు లేకపోవడంతో ఆ సొమ్మును ట్రెజరీలో జమ చేస్తామని డిఎస్‌పి బేతపూడి ప్రసాద్ తెలిపారు.

'గుండ్లకమ్మ'లో మొసలి..



మృతిచెందిన మొసలి

మత్స్యకారుల వలలో పడి మృతి ▶ 3లో

పొగాకు కిలో అత్యధిక ధర రూ.232

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మండలంలోని పేర్నమిట్ట పరిధిలోనున్న ఒంగోలు 1వ పొగాకు వేలం కేంద్రానికి గురువారం మండలంలోని చిలకపాడు గ్రామ రైతులు వేలం కేంద్రానికి 1,184 పొగాకు బేళ్లను అమ్మకానికి తీసుకొచ్చారు. వాటిలో 987 బేళ్ల కొనుగోళ్లు జరిగాయి. వివిధ కారణాలతో 168 బేళ్లను తిరస్కరించారు. అత్యధిక ధర కిలో రూ.232 పలుకగా అత్యల్ప ధర రూ.220 పలికింది. సరాసరి కిలో ధర రూ.228.38 రూపాయలు పలికింది. వేలంలో 23 కంపెనీలు పాల్గొన్నాయి. వేలం కేంద్రం నిర్వహణాధికారి ఎం రవికాంత్ వేలాన్ని నిర్వహించారు.

కొండపిలో..

కొండపి: కొండపి పొగాకు వేలం కేంద్రంలో గురువారం 178 పొగాకు బేళ్లను తిరస్కరించామని వేలం నిర్వహణాధికారి జి సునీల్‌కుమార్ తెలిపారు. వేలం కేంద్రానికి నేతివారిపాలెం, రామచంద్రపురం గ్రామాలకు చెందిన రైతులు 944 బేళ్లు అమ్మకానికి ఉంచారు. అందులో 766 బేళ్లు కొనుగోలు చేయగా మిగిలిన 178 బేళ్లు వివిధ కారణాల చేత ఇంటికి తిరుగుముఖం పట్టాయి. అత్యధిక ధర రూ.232, అత్యల్ప ధర రూ.220, సరాసరి ధర కిలో రూ.227.98 పలికిందన్నారు.

SRI SARASWATHI COLLEGE OF EDUCATION (B.Ed)

Sri Saraswathi nagar,Tallur(vill&MD), Prakasam(Dist) -523264
(Recognised by N.C. T. E & Affiliated To Andhrakesari University)
Website:srisaraswathibedcollege.com,CELL:9848879655,8919145066.

B.Ed. ADMISSIONS NOTIFICATION -2023
CATEGORY-B(25%)-UNDER MANAGEMENT QUOTA &
SPOT ADMISSIONS(CATEGORY-A)

Applications are invited from Edcet-2023 qualified or Non EDCET candidate's seeking admissions into two years B.Ed course for the year of 2023-25. Applications can be obtained from the college website or office in person at working hours and also apply through online or offline with paying of registration fee for CAT-B seats. CAT-B, spot admissions will be conducted at college from 30/03/2024 to 03/04/2024. Interested candidates may come with all original certificates and Tution fee.

Vacancy position: Category-B (Management quota) - 25 SEATS
Category-A (spot admissions). - 74 SEATS
EWS Quota - 10 seats

Principal

SHAIDA COLLEGE OF EDUCATION (B.Ed)

DARSI (V) Kurichedu Road, DARSI (M), Prakasam(Dist) -523247
(Recognised by N.C. T. E & Affiliated To Andhrakesari University)
Website:smeducationalsociety.com,CELL:9848985128,9603994212.

B.Ed. ADMISSIONS NOTIFICATION -2023
CATEGORY-B(25%)-UNDER MANAGEMENT QUOTA &
SPOT ADMISSIONS(CATEGORY-A)

Applications are invited from Edcet-2023 qualified or Non EDCET candidate's seeking admissions into two years B.Ed course for the year of 2023-25. Applications can be obtained from the college website or office in person at working hours and also apply through online or offline with paying of registration fee for CAT-B seats. CAT-B, spot admissions will be conducted at college from 30/03/2024 to 03/04/2024. Interested candidates may come with all original certificates and Tution fee.

Vacancy position: Category-B (Management quota) - 25 SEATS
Category-A (spot admissions). - 75 SEATS
EWS Quota - 10 seats

Principal

CHANIKYA COLLEGE OF EDUCATION

Ongole Road, Giddaluru (V & M) Prakasam (Dist)., AP. 523357
(Recognised by N.C. T. E & Affiliated To Andhra Kesari University)
Website: www.chanikya institutions.in, Email: chanikyaeducations@gmail.com
CELL: 7981849413 , 9071043046

B.Ed. ADMISSIONS NOTIFICATION -2023
CATEGORY-B(25%)UNDER MANAGEMENT QUOTA &
SPOT ADMISSIONS(CATEGORY-A)

Applications are invited from EdCET-2023 qualified or Non EDCET candidate's seeking admissions into two years B.Ed course for the year of 2023-25. Applications can be obtained from the college website or office in person at working hours and also apply through online or offline with paying of registration fee for CAT-B seats. CAT-B, Spot admissions will be conducted at college from 30/03/2024 to 03/04/2024. Interested candidates may come with all original certificates and Tution fee.

Vacancy position: Category-B (Management quota) - 25 SEATS
Category-A (spot admissions). - 75 SEATS
EWS Quota - 10 seats

Secretary & Correspondent : 9071043046

SRI RAJA RAJESWARI COLLGE OF EDUCATION(B.Ed)

Pulipadu (V)Mundlamuru (MD)Darsi (Taluk)Prakasam -523265(Recognised by N.C.T.E and Affilited to Andhrakesari University)Website:WWW.srrcoe.in
Email:reddy.to@gmail.com

B.ED.ADMISSIONS NOTIFICATION -2023
CATEGORY -B (25%)-UNDER MANAGEMENT QUOTA &
SPOT ADMISSIONS (CATEGORY -A)

Applications are invited from Edcet -2023 qualified or Non EDCET candidate 's seeking admissions into two years B.Ed course for the year 2023-25 Applications can be obtained from the college website or office in person at working seats.CAT -B spot admissions will be conducted at college from 30/03/2024 to 03/04/2024 Interested candidates may come with original certificates and Tution fee.

Vacancy position: Category-B (Management quota) - 25 SEATS
Category-A (spot admissions). - 75 SEATS
EWS Quota - 10 seats

Contacts:Secratary &Correspondent:9849379952. Principal:6303504066

ALPHA COLLEGE OF EDUCATION (B.Ed)

Markapuram Road, PODILI(M), Prakasam DT.523240.(Recognised by N. C. T. E. & Affiliated to Andhra Kesari University) Website:www.alphacoe.org, email:csreducation@gmail.com Cell:9440569709, 9440201730.

B.Ed ADMISSIONS NOTIFICATION -2023
CATEGORY-B(25%), UNDER MANAGEMENT QUOTA &
SPOT ADDMISSIONS (CATEGORY-A)

Applications are invited from Edcet-2023 qualifed or non EDCET Candidates Seeking Admissions into two years B. Ed course for the year of 2023-25.Applications can be obtained from the college website or office in person at working hours and also apply through online or off line with paying of registration fee for CAT-B seats.CAT-B spot adimissions will be conducted at college from 30/03/2024 to 03/04/2024.Interested candidates may come with all original certificates and tution fee.

Vacancy position: Category-B (Management quota) - 25 SEATS
Category-A (spot admissions). - 75 SEATS
EWS Quota - 10 seats

Secretary & Correspondent **Principal**

బహిరంగ ప్రకటన

మా క్లయింటు అయిన బాపట్ల జిల్లా, బాపట్ల టవును, డోర్ నెం.18-11-27,దర్శి కంపౌండులో నివాసం దర్శి రామారావు గారి కుమారుడు దర్శి హరిబాబు, వయస్సు 49 సం.లు, (ఆధార్ నెం. 7994 7523 3502) అను వారి సంజాయిషీ మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా :-

నా క్లయింట్ యొక్క స్థిరాస్థి అనగా ప్రకాశంజిల్లా, ఒంగోలు మండలం, పెళ్ళూరు గ్రామ సర్వే,నెం 203, 200/1ఎ,203/2బి, 203/1సి ర్లులో ప్లాట్. నెం:142కు సంబంధించిన ఓరిజినల్ దస్తావేజు యొక్క లింక్ దస్తావేజు రిజిస్ట్రేషన్ దస్తావేజు తేది. 13-07-2011, దస్తావేజు నెం. 9689/2011 తీసుకొని ఒంగోలులోని కోర్టు సెంటర్ వద్దకు వచ్చి జెరాక్స్ షాపుకు పోయి జెరాక్స్ తీసుకొని చూసుకొనగా పై ఓరిజినల్ రిజిష్టర్డ్ లింకు సేల్ డీడ్ నెం. 9689/2011, ఈ రోజున అనగా తేది. 26-03-2023న మిస్ అయినది. కావున ఎవరికైనను దొరికిన యెడల క్రింది అడ్రస్ కు వెంటనే తెలుపవలెను.

స్థలం : ఒంగోలు,
తేది : 28-03-2024 **ఇట్లు**

జాగర్లమూడి సురేష్ బాబు
సామంతపూడి శ్రీనివాసరావు,
సెల్ : 94402 66265,
99480 50947,
న్యాయవాదులు,
జిల్లా కోర్టు ఎదురు, ఒంగోలు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, ఒంగోలు

IA NO : 1321/2022
In
OS NO : 459/2015

తాళ్లూరి సీతమ్మ (డైడ్)మరియు ఇతరులు..పిటిషనర్స్
వర్సెస్
చుండూరి వెంకటరావు ... రెస్పాండెంట్

To

చుండూరి వెంకటరావు, తండ్రి చలమయ్య,
న్యాయవాది మరియు వ్యవసాయం,
నేటివ్ ఆఫ్ : నాగులుప్పలపాడు గ్రామం
మరియు మండలం, ప్రకాశం జిల్లా.
ప్రస్తుత నివాసం : ప్లాట్ నెంబర్ 302,
గోల్డెన్ ఎన్ క్లేవ్, మంగమూరు రోడ్డు, ఒంగోలు.

పై నెంబర్ పిటిషన్ లో మీ యొక్క హాజరు నిమిత్తం తేదీ:11-04-2024న వాయిదా అయియున్నది కావున సదరు తేదీన మీరు ఉదయం 10:30కి పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను లేనియెడల సదరు పిటిషన్ శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షముగా విచారించి తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియపరచడమైనది

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

ఇట్లు
జాగర్లమూడి సురేష్‌బాబు
అడ్వకేట్, జిల్లా కోర్టు ఎదురు,
గోల్డెన్ టవర్స్ ఒంగోలు.
సెల్ : 9948050947

శ్రీ కనిగిరి సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
నోటీసు
అండర్ ఆర్డరు 5 రూలు 20 ఆఫ్ సివిలు ప్రొసీజరల్ కోడ్

O.S.NO.218/2023

ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు,
అరి వేముల తరఫున వారి బ్రాంచ్ మేనేజర్.... వాది
మరియు
శ్రీ కడప శ్రీనివాసులు మరియు వగైరాలు
... ప్రతివాదులు

టు
శ్రీమతి. పంగా వెంకట రత్తమ్మ,
భర్త: బాలయ్య, ఇంటి నెంబర్: 1-117,
మెయిన్‌రోడ్, రెడ్డిగారి కొత్తపల్లి గ్రామం,
చంద్రశేఖరపురం మండలం,
ప్రకాశం జిల్లా - 523112 గారికి,

పై నంబరున దావాలో శ్రీ కోర్టు వారు మీకు దావా సమన్లు పత్రికా ముఖంగా ఆదేశించిఉన్నారు. కావున మీరు తేది.15-04-2024దిన ఉదయం గం.10.30కు మీరు పై కోర్టు వారి ఎదుట స్వయంగా కానీ మీ లాయర్ ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షముననే దావాను తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

// పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
యం.వి.విజయ్ కుమార్,
వాది తరపు అడ్వకేట్,
కనిగిరి, ప్రకాశం జిల్లా.
సెల్:9490729398

C.P.C. ఆర్డర్ 21 రూల్ 66, 64 నోటీసు
మహారాజశ్రీ చీరాల సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E. P. 24/2022
in
F.D.177/2021
in
O.S. 29/2016

Between.
పడవల రాజేంద్ర ప్రసాద్ ...డి.హెచ్.ఆర్/ పిటిషనర్
Vs
కత్తి అశోక్ కుమార్.......జె.డి.ఆర్ / రెస్పోండెంట్

To

కత్తి అశోక్ కుమార్.
S/o రత్నరాజు, హిందు, వ్యాపారం,
R/o లక్ష్మి పురం, పౌల్ట్రీ ఫామ్ దగ్గర,
కొత్తపేట గ్రామం, వేటపాలెం మండలం,
బాపట్ల జిల్లా, చీరాల డి.ఎమ్.సి

పై కోర్ట్ నందు డి.హెచ్.ఆర్/ పిటిషనరు పిటిషన్ పరిహారం నిమిత్తం, మీ పై డిక్రీ అమలు పిటిషన్ దాఖలు చేయగా, సదరు పిటిషన్ నందు వేలం నోటీస్ జారీ చేసియున్నారు. మీ హాజరు నిమిత్తం వాయిదా ది.19-04-2024. కావున మీరు పై కోర్ట్ వారి యెదుట వాయిదా తేదీ.19-04-2024న ఉదయం గం.10.30 ని.కు స్వయంగా కానీ వకీలు ద్వారా కానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున వ్యవహారం తీర్మానం చేయబడునని, ఇందు మూలంగా తెలియ చేయుటమైనది.

వాయిదా తేదీ : 19-04-2024.
చీరాల
ది.19-03-2024

// కోర్ట్ వారి ఉత్తర్వులు మేరకు //
పోతిని సురేంద్ర
పోతిని వెంకన్న చౌదరి
D.Hr తరుపు అడ్వకేట్స్
పర్చూరు

బహిరంగ వేలం నోటీసు

గ్రామపంచాయతీ కార్యాలయం
ఈపూరుపాలెం,చీరాల మండలం

ఆర్.ఓ.సి.నెం.1/2024 **తేదీ:26-03-2024**

బాపట్ల జిల్లా, చీరాల మండలం, ఈపూరుపాలెం గ్రామ పంచాయితీ నందు ఈ క్రింది తెలియ చేసిన విధముగా ఆంధ్రరత్న కూరగాయల మార్కెట్ మరియు జంతు వధశాలకు విడివిడిగా తేదీ: 01/04/2024 ఉదయం గం.11.00ని.లనుండి బహిరంగ వేలం పాటలు నిర్వహించబడును. 2024-25 ఆర్థిక సంవత్సరమునకు ఆంధ్రరత్న కూరగాయల మార్కెట్ కు దినసరి రుసుములు వసూలు చేసుకొనుటకు ప్రభుత్వం వారు జారీ చేసిన మద్దతు ధర ఉత్తర్వులు ప్రకారం రూ.155000/- లు ధరావత్తు గ్రామపంచాయితీకి చెల్లించి రూ.250000/- లు విలువ కలిగిన తహశీల్దార్ వారిచే ధృవీకరించ బడిన సాల్వెన్సీ ధృవ పత్రంను సమర్పించి వేలం పాటలో పాల్గొనవచ్చును. అలానే జంతువధ శాలకు సంబంధించి ప్రభుత్వం వారు జారీ చేసిన మద్దతు ధర ఉత్తర్వులు ప్రకారం ధరావత్తు రూ.102000/- లు గ్రామపంచాయితీకి చెల్లించి బహిరంగవేలం లో పాల్గొన వచ్చును. మిగిలిన వివరములు కార్యాలయ పనివేళల యందు తెలుసుకొనవచ్చు.

వరుస నెం	బహిరంగ వేలం షెడ్యూలు వివరములు	వేలం పాటలో పాల్గొనుటకు చెల్లించవలసిన ధరావత్తు రూ.లలో	సమర్పించ వలిసిన సాల్వెన్సీ ధృవపత్రం విలువ రూ.లలో
1	2024-25 సం.నకు ఆంధ్రరత్న కూరగాయల మార్కెట్ నందు దినసరి రుసుము ను వసూలు చేసుకొనుట	155000	250000
2	2024-25 సం. వరకు జంతు వధశాల నందు దినసరి రుసుమును వసూలు చేసుకొనుట	102000	

షరతులు :

1. ప్రభుత్వ మద్దతు ధర ఉత్తర్వులు/ గ్రామ పంచాయితీ నోటిఫికేషన్ ప్రకారం పాట నిర్వహించ బడును.
2. గ్రామ పంచాయితీ కి బకాయిలు ఉన్నవారు వేలం పాటలో పాల్గొనుటకు అనర్హులు
3. వేలం షరతులకు లోబడి మాత్రమే పాటలో పాల్గొన వలెను
4. సహేతుక కారణాలు ఉన్నచో వేలం పాటను వాయిదా వేయుటకు పంచాయితీ కార్యదర్శి వారికి పూర్తి అధికారం కలదు.

టి.వెంకటేశ్వరరావు
పంచాయితీ కార్యదర్శి,
గ్రామపంచాయితీ,ఈపూరుపాలెం

REPALLE CHRISTIAN COLLEGE OF EDUCATION

REPALLE, BAPATLA DISTRICT pin:-522265
Recognized by NCTE New Delhi
AFFILIATED TO ACHARYA NAGARJUNA UNIVERSITY,GUNTUR.

ADMISSIONS NOTIFICATION FOR B.Ed COURSE UNDER CATEGORIES-SPOT & B

APPLICATIONS ARE INVITED FROM ELIGIBLE CANDIDATES ADMISSIONS INTO B.Ed COURSE
FOR THE ACADEMIC YEAR 2023-24 ALONG WITH ALL CERTIFICATES ON OR BEFORE 03.04.2024
FOR SPOT ADMISSIONS & 12.04.2024 FOR CAT.'B' ADMISSIONS. APPROVALS OF ADMISSIONS ARE SUBJECTED TO THE GUIDELINES OF APEDCET-2023&APSCHE.

DR.EMMANUEL REBBA
CONTACT: 8866275959, 9247248726. SECRETARY & CORRESPONENT

పెళ్లింట మృత్యుఘోష

(మొదటిపేజీ తరువాయి)

సమయంలో టిఎస్08 హెచ్‌యు 1567 నెంబరు గల కారులో కందుకూరుకు తిరుగు ప్రయాణమయ్యారు. టంగుటూరు మండలం, తూర్పునాయుడుపాలెం జాతీయరహదారి ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్దకు వచ్చేసరికి కారు డ్రైవింగ్ చేస్తున్న తల్లపనేని వినోద్ నిద్రమత్తులో కారును పక్కకుపోనివ్వగా అదుపుతప్పింది. ఫ్లైఓవర్ బ్రిడ్జి డివైడర్‌ను ఢీకొని కిందకు పల్టీ కొట్టిన కారు జాతీయ రహదారి ఫెన్సింగ్ వైపు దూసుకెళ్లి ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో పెళ్లి కుమార్తె తల్లి రాయని అరుణ, కుటుంబసభ్యులు తల్లపనేని దివ్య(28), గుళ్లాపల్లి శ్రావణి(22) అక్కడికక్కడే మృతిచెందారు. పెళ్లి కుమార్తె సోదరుడు రాయని వేణు, డ్రైవర్ తల్లపనేని వినోద్‌తో పాటు వినోద్ కుమారుడు అభిలాష్ తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న ఎన్ హెచ్16 జాతీయ రహదారి పెట్రోలింగ్ సిబ్బందితో పాటు సింగరాయకొండ సిఐ దాచేపల్లి రంగనాథ్, టంగుటూరు ఎస్సై ఎ.నాగేశ్వరరావు, పోలీస్ సిబ్బంది హుటాహుటిన సంఘటనాస్థలానికి చేరుకొని మతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఒంగోలు జిజిహెచ్‌కు తరలించారు. గాయపడిన వారికి ప్రథమ చికిత్స చేసి.. మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ వైద్యశాలలకు తరలించారు.

నిద్ర మత్తే ప్రమాదానికి కారణం

కారుడ్రైవింగ్ చేస్తున్న తల్లపనేని వినోద్ నిద్ర మత్తు వల్లే ఈ రోడ్డు ప్రమాదం జరిగిందని శింగరాయకొండ సిఐ దాచేపల్లి రంగనాథ్ స్పష్టం చేశారు. టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెం వద్దకు కారు వచ్చిన సమయంలో కారు 120 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తున్నట్లు పోలీసులు అంచనా వేశారు.



వాహన తనిఖీలు చేస్తున్న అధికారులు

ముమ్మరంగా వాహన తనిఖీలు

ప్రజాశక్తి-కనిగిరి

ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో కనిగిరి పట్టణంలో గురువారం సాయంత్రం ఎస్ఐ త్యాగరాజు పోలీసు సిబ్బందితో వాహన తనిఖీలను చేపట్టారు. ఎస్పీ ఆదేశాల మేరకు తనిఖీలను ముమ్మరంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ తనిఖీలు ఎన్నికల కోడ్ అమలులో ఉన్నంతవరకు నిరంతరం జరుగుతాయని తెలిపారు. ఆధార పత్రాలు లేకుండా ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తూ నగదును తరలించే ప్రయత్నం చేస్తే సీజ్ చేస్తామని హెచ్చరించారు. అందుకు కారణమైన వారిపై తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

E.P.No.74/2021

O.S.No.61/2017

శీలం వెంకటేశ్వర్లు,
వగైరాలు ... DHRS / వాదులు
V/s.
శీలం కోటేశ్వర రావు ... JDR / ప్రతివాది

వేలం ప్రకటన

పై నెంబరు డిక్రీ బాకీ (E.P బాకీ) రాబట్టుటకు పై కోర్టు వారు ఈ క్రింది షెడ్యూలు దాఖలా JDR తాలూకు స్థిరాస్తులను తే22-04-2024 దిన ఉదయం 10.30 నిమిషముల నుండి బహిరంగ వేలం నిర్వహించెదరు. కాన ఇందుమూలముగా యావన్మందికీ తెలియజేయునది ఏమనగా క్రింది ఆస్తులు కొనుగోలు చేయుటకు ఆసక్తి కలవారు. పై తేదీన పై కోర్టు వారి ఎదుట హాజరు అయి వేలం పాటలో పాల్గొని, కొనుగోలు చేసుకొనవలసిందిగా తెలియజేడమైనది.

షెడ్యూలు

Item No.1:
Prakasam District. Singarayakonda Sub Registration, Singarayakonda Mandal, Somarajupalli Village and Panchayat, Sy.No.508 an extent of Ac.0.05 cents of vacant site wherein a tiled house an extent of 12 gadees plinth area including Bathroom and letrin, bounded by :- **East:** House of Seelam Lakshmi Narayana, S/o Veeraiah, **South:** Bazaar, **West :** House of Nama Koteswara Rao, Son of Subbarao, **North:** Vacant site of Seelam Brahmaiah, son of Subbarao, Within the boundaries an extent of Ac.0.05 cents.
DHR Value **Rs.1,00,000/-**
Amin Value **Rs.1,50,000/-**
Market Value **Rs.3,63,000/-**

Item No.2:
Prakasam District. Singarayakonda Sub Registration, Singarayakonda Mandal, Somarajupalli Village and Panchayat, Sy. No.319/1 an extent of Ac.0.13 cents wet land bounded by :- **East:** Land of Seelam Jayamma, W/o Subbaiah, **South:** Land of Seelam Bhaskara Rao, W/o Subbaiah, **West :** Road, **North:** Land of Arreboina Bala Kotaiah, S/o Veeraiah, Within the boundaries an extent of Ac.0.13 cents.
DHR Value **Rs.50,000/-**
Amin Value **Rs.1,00,000/-**
Market Value **Rs.61,100/-**

Item No.3:
Prakasam District. Singarayakonda Sub Registration, Singarayakonda Mandal, Somarajupalli Village and Panchayat, Sy. No.527/2A an extent of Ac.0.26 cents wet land bounded by:- **East:** Land of Velpula Venkaiah son of Venkateswarlu and Velpua Venkata Subbaiah, son of Venkaiah, **South:** Land of Seelam Bhaskara Rao, W/o Subbaiah, **West :** Panta Kaluva, **North:** Panta Kaluva, Within the boundaries an extent of Ac.0.26 cents.
DHR Value **Rs.1,00,000/-**
Amin Value **Rs.2,00,000/-**
Market Value **Rs.1,22,200/-**

Advocate for DHR
SK.SHAMSHUDDIN, B.A., LL.B.,
ADVOCATE
Opp: Rural Police Station,
Kandukur, Prakasam District.

'బార్' అధ్యక్షుడుగా కేశన వెంకట గోపాలరావు

ప్రజాశక్తి-రేపల్లె

రేపల్లె న్యాయవాదుల సంక్షేమ సంఘం 2024-25 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి, ప్రముఖ న్యాయవాది జి ప్రశాంత్ కుమార్ తెలిపారు. గురువారం స్థానిక బార్ అసోసియేషన్ హాల్లో జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఆయన ప్రకటించారు. ఈ ఎన్నికలలో బార్ అధ్యక్షుడుగా కేశన వెంకట గోపాలరావు 52 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. కార్యదర్శిగా 81 ఓట్ల మెజారిటీతో జివి గిరిధర్, సంయుక్త కార్యదర్శిగా 52 ఓట్ల మెజారిటీ ఓ రాంబాబు, గ్రంథాలయ కార్య దర్శిగా 101 ఓట్ల మెజారిటీ కె సంజయ్ గెలుపొంది ఎన్నికైనట్లు తెలిపారు. ఉపాధ్యక్షుడుగా పి భూషణం, కోశాధికారిగా వై రాజేష్, క్రీడలు సాంస్కృతిక కార్యదర్శి పి నాగాంజనేయులు, ఐదుగురు కార్యవర్గ సభ్యులు వై ధర్మతేజ, ఆళ్ల సూరిబాబు, జి రామారావు, నల్లూరి వెంకటేశ్వర రావు, జి కుమార్ న్యాయవాదులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎలక్షన్ అధికారి గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్ తెలిపారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగినందుకు సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వారికి ఎన్నిక విజేత ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

తప్పుడు వార్తలు ప్రచారం చేస్తే చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

సమాచారమివ్వాలన్నారు. వివాదాస్పద పోస్టింగ్ సంబంధించి అడ్మిన్ చర్యలు తీసుకోకుంటే వారిపై ఐపిసి 153 ఏ, సంబంధిత చట్టాల ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. సామాజిక మాధ్యమాలలో వస్తున్న అసభ్యకర, అభ్యంతరకర, విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టింగులకు సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే స్థానిక పోలీసులకు లేదా ప్రకాశం జిల్లా పోలీస్ వాట్సప్ నెంబర్: 9121102266 కు సమాచారం తెలియజేయాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని జిల్లా ఎస్‌పి తెలియజేశారు.


మృతిచెందిన మొసలిని పరిశీలిస్తున్న అధికారులు

గుండ్లకమ్మలో మొసలి

మత్స్యకారుల వలలోపడి మృతి

ప్రజాశక్తి-మద్దిపాడు

మండల పరిధిలోని మల్లవరం గుండ్లకమ్మ డ్యాములో గురువారం మొసలి కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే.. అన్నంగి గ్రామానికి చెందిన అనిల్ అనే మత్స్యకారుడు బుధవారం రాత్రి డ్యాములో చేపలు పట్టేందుకు వలవేసి వెళ్లాడు. గురువారం ఆ వలను తీసుకునేందుకు డ్యామ్‌లోకి వెళ్లగా వల తీసేటప్పుడు బరువుగా ఉండటంతో చేపలు ఎక్కువగా పడి ఉంటాయని ఆశతో లాగడంతో అందులో మొసలి చిక్కుకొని చనిపోయి ఉంది. ఈ విషయం తెలియడంతో స్థానికులు అధిక సంఖ్యలో డ్యాం వద్దకు చేరుకున్నారు. ఫారెస్ట్, మత్స్యశాఖ అధికారులు కూడా మొసలిని పరిశీలించారు. మొసలిని ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శశిభూషణ్ స్వాధీనం చేసుకున్నారు. మొసలిని పరిశీలించిన వారిలో ఫిషరీస్ జెడి చంద్రశేఖర్‌రెడ్డి, ఏడి ఉషా కిరణ్, ఎఫ్‌డిఓ ఆశ, ఫిషరీస్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, మత్స్యకారులు ఉన్నారు.

ఆరుగురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-శింగరాయకొండ

జరుగుమల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి అడ్డరోడ్డు వద్ద గురువారం నాడు లారీ ఆటో ఢీకొన్న ప్రమాదంలో ఆరుగురికి తీవ్ర గాయాలైన సంఘటన జరిగింది. జరుగుమల్లి అడ్డరోడ్డు నుంచి టంగుటూరు సర్వీసు రోడ్డులో ఆటో వెళ్తుండగా టంగుటూరు నుంచి వస్తున్న టిప్పర్ ఆటోను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో విక్కిరాలపేట గ్రామానికి చెందిన వెంకట్రావు, ఆయన సతీమణి రమాదేవి, గోవర్ధన్, మోక్షజ్ఞ, ఆదిత్య అనే వ్యక్తులకు గాయాలయ్యాయి. ఇది ఆటోలో జరుగుమల్లి గ్రామానికి చెందిన దీప్తి అనే ఒక పాప కూడా ఆటోలో వెళుతుండగా గాయాలయ్యాయి. వీరిని 108 వాహనంలో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. ఘటనా స్థలాన్ని జరుగుమల్లి పోలీసులు పరిశీలించారు. ఆటోను, లారీని అదుపులోకి తీసుకొని గాయపడిన వారి వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ప్రమాదంలో దెబ్బతిన్న ఆటో


కుక్కల దాడిలో మృతి చెందిన గొర్రెలు

కుక్కల దాడిలో 68 గొర్రెలు మృతి

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

హనుమంతునిపాడు మండల కేంద్రంలోని సీతారాంపురం గ్రామంలోని గురువారం సాయంత్రం కుక్కల దాడిలో 68 గొర్రెల మృతి చెందాయి. సీతారాంపురం గ్రామానికి చెందిన తెల్లయ్య, గురవయ్యకు సంబంధించిన గొర్రె పిల్లలను దొడ్లో కట్టేశాడు. కుక్కల మంద వచ్చి దాడి చేయడంతో 68 గొర్రె పిల్లలు మృతి చెందాయి. దీంతో సుమారు రూ.3 లక్షల వరకు నష్టం జరిగిందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు విజ్ఞప్తి చేశారు.

వృద్ధ ఓటర్లకు ప్రత్యేక సదుపాయాలు

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి రంజిత్ బాషా

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

దివ్యాంగులు, వృద్ధ ఓటర్లకు ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి రంజిత్ బాషా తెలిపారు. దివ్యాంగులు, వృద్ధ ఓటర్లకు ప్రత్యేక సదుపాయాలు కల్పించే అంశంపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ప్రతి పోలింగ్ కేంద్రంలో దివ్యాంగులు, వృద్ధ ఓటర్లకు స్నేహపూర్వక వాతావరణం కల్పించాలని చెప్పారు. 14,525మంది దివ్యాంగ ఓటర్లు ఉన్నారని, 85 సంవత్సరాలు దాటిన వృద్ధ ఓటర్లు 8,633మంది ఉన్నారని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వారీగా మ్యాపింగ్ చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. అన్ని నియోజకవర్గాల్లో ఆదర్శ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. నియోజకవర్గాల్లో, పోలింగ్ కేంద్రాల వారీగా వీల్ చైర్స్ ఏర్పాటుపై ఆర్ఓల నుంచి నివేదిక తెప్పించుకోవాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో దివ్యాంగులు, వృద్ధుల కొరకు తప్పనిసరిగా ర్యాంప్‌లు ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల సమయంలో దివ్యాంగులు పోలింగ్ కేంద్రాలకు వచ్చేలా వాహనాలు ఏర్పాటు చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల్లో దివ్యాంగులకు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేయాలన్నారు. దివ్యాంగులు, వృద్ధ ఓటర్లు సులభతరంగా ఓటు వేసేలా స్నేహపూర్వక వాతావరణం కల్పించాల్సిన ప్రాథమిక బాధ్యత అధికారులపై ఉందని చెప్పారు. వృద్ధులు, దివ్యాంగుల కొరకు హోమ్ ఓటింగ్ విధానాన్ని ఎన్నికల కమిషన్ నూతనంగా ప్రవేశపెట్టిందని అన్నారు. "సక్షం యాప్"లో వృద్ధులు, దివ్యాంగులు తమ పేర్లు ముందస్తుగా నమోదు చేసుకునే అవకాశం ఎన్నికల కమిషన్ కల్పించిందని అన్నారు. హోమ్ ఓటింగ్ విధానంపై ఆరు నియోజకవర్గాల్లో అధికారులకు శిక్షణ, అవగాహన చేపట్టాలన్నారు. సదరు ఓటర్లు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో డిఆర్ఓ సిహెచ్ సత్తిబాబు, పిడబ్ల్యుడి ఓటర్ల నోడల్ అధికారి గుణశీల, డీఈఒ నారాయణ రావు, డిఆర్‌డిఎ పిడి వై పిచ్చిరెడ్డి, బాపట్ల మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ పి రంజిత్ బాషా

చెక్ పోస్టులలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది

అప్రమత్తంగా వ్యవహరించాలి

◆ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలి ◆ జిల్లాలో 12 చెక్ పోస్టుల ఏర్పాటు ◆ ఎస్పీ వకుల్ జిందాల్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

చెక్ పోస్ట్ విధులు నిర్వహించే పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రతినిత్యం అప్రమత్తంగా వ్యవహరించాలని ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశించారు. చెక్ పోస్టులలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందిని ఉద్దేశించి ఆయన గురువారం మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా నగదు, అక్రమ మద్యం, ప్రజలను ప్రలోభాలకు గురిచెయ్యడానికి అవకాశం ఉన్న వస్తువుల తరలింపును అడ్డుకునేందుకు జిల్లాలో ప్రస్తుతం 12చోట్ల చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇతర జిల్లాల సరిహద్దులలో 9చెక్ పోస్టులు, జిల్లాలో అంతర్గతంగా ప్రధానమైన ప్రదేశాలలో మరో 3చెక్ పోస్టులను ఏర్పాటు చేశామని అన్నారు. చెక్ పోస్ట్‌ల వద్ద రోజువారి మూడు షిఫ్టులలో పోలీస్ సిబ్బంది విధులు నిర్వహిస్తూ 24గంటలు అప్రమత్తంగా వుండే విధంగా చర్యలు తీసుకున్నామని అన్నారు. వీరు ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి, తనిఖీ చేసిన వాహన వివరాలను నమోదు చేసుకుంటారని అన్నారు. ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్న నేపథ్యంలో ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు రూ.50వేలకు మించి నగదు తీసుకెళ్లొద్దని తెలిపారు. ఒకవేళ అవసరాల రీత్యా తీసుకెళ్తే సంబంధిత ఆధారాలు, ధ్రువీకరణ పత్రాలను అధికారులకు చూపించాలని అన్నారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల నియమావళిని పాటిస్తూ వాహనాల తనిఖీల సమయంలో చెక్ పోస్ట్ పోలీసులకు సహకరించాలని కోరారు. జిల్లాలోకి ఎలాంటి అక్రమ మద్యం, నగదు, ప్రలోభాలకు గురిచేసే వస్తువుల రవాణా జరగకుండా అడ్డుకట్ట వేయటమే లక్ష్యంగా పోలీస్ అధికారులు, సిబ్బంది చెక్ పోస్టులలో విధులు నిర్వహించాలని అన్నారు. ఆర్టీసీ బస్సులు, ప్రభుత్వ వాహనాలపై ఎలాంటి అనుమానం కలిగిన తక్షణమే తనిఖీలు చేపట్టాలని సూచించారు. రూ.50 వేలకు మించి నగదు తరలిస్తూ ఆధారాలు లేకుంటే వాటిని సీజ్ చెయ్యాలని ఆదేశించారు. ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులలో పోలీసు అధికారులు, సిబ్బంది ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. ప్రధాన రహదారులు, కూడళ్ల ద్వారా వెళ్తున్న బస్సులు, లారీలు, కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు, ఇతర వాహనాలను తనిఖీలు చేస్తున్నారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా సరైన ఆధారాలు చూపించకుండా తరలించే నగదు, అక్రమ మద్యం, ప్రజలను ప్రలోభపెట్టె వస్తువులను సీజ్ చేస్తున్నారు.



వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీస్ అధికారులు

కుటుంబ సభ్యుడిని కోల్పోయినంత బాధ

ఓం ప్రకాష్ సంస్మరణ సభలో దామచర్ల సత్య

ప్రజాశక్తి - టంగుటూరు

టిడిపి నాయకులు పమిడి ఓం ప్రకాష్ అకాల మరణాన్ని జీర్ణించుకోలేకున్నామని, కుటుంబ సభ్యుడిని కోల్పోయినంత బాధ కలుగుతోందని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల గుండెపోటుతో అకాల మరణం చెందిన పమిడి ఓం ప్రకాష్ సంస్మరణ సభ గురువారం టంగుటూరులో నిర్వహించారు. ఈ సందర్భంగా సత్య మాట్లాడుతూ టిడిపి ఓ మంచి మిత్రుడిని కోల్పోయిందని, ఇది పార్టీకి తీరని లోటని అన్నారు. అనంతరం ఓం ప్రకాష్ చిత్రపటం వద్ద స్థానిక నాయకులతో కలిసి ఘనంగా నివాళి అర్పించారు. ఓం ప్రకాష్ కుటుంబానికి టిడిపి అన్ని విధాలా అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, టిడిపి మండల, పట్టణ అధ్యక్షులు కామని విజయకుమార్, కామని నాగశ్రీను, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, వల్లూరు టిడిపి నాయకులు కొమ్మి శ్రీనివాసరావు, వార్డు సభ్యులు మక్కెన కోటేశ్వరరావు, నాయకులు మక్కెన వెంకట్రావు పాల్గొన్నారు.



చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న దామచర్ల సత్య



అతిసార బాధితులకు సేవలను పరిశీలిస్తున్న డిపిఓ

క్లోరినేషన్ తప్పకుండా చేయాలి

పిన్ని బోయినవారిపాలెంను సందర్శించిన డిపిఓ

ప్రజాశక్తి - బాపట్ల

తూర్పు పిన్ని బోయినవారిపాలెం గ్రామంలో మంచి నీటి సరఫరా ఓవర్ హెడ్ ట్యాంకు ద్వారా అయ్యే నీటి కుళాయిలను పరిశీలించి క్లోరినేషన్ క్రమం తప్పకుండా చేయాలని జిల్లా పంచాయతీ అధికారి వి రవికుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం గ్రామాన్ని ఆయన సందర్శించారు. ప్రజలకు మరికొన్ని రోజుల పాటు ట్యాంకుల ద్వారా సురక్షితమైన మంచినీటిని అందించాలని చెప్పారు. ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. గ్రామంలో కొనసాగుతున్న వైద్య శిబిరాన్ని సందర్శించారు. విరేచనాలతో బాధపడుతున్న రోగులకు అందించే సేవలను అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బందికి సూచనలు చేశారు. అవసరమైన బాధితులకు సెలైన్ ఎక్కించేందుకు బెడ్ సౌకర్యం ఏర్పాటు చేయాలని అన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరు కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని పంచాయతీ, సచివాలయ, వైద్య, ఆరోగ్య సిబ్బంది సంయుక్తంగా ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. వైద్య శిబిరాన్ని నిరంతరం కొనసాగించాలని అన్నారు. అవసరమైన వారికి వైద్య పరీక్షలు చేసి మందులు అందించాలని సూచించారు. ఆయనతో పాటు ఇఓ పిఆర్ అండ్ ఆర్‌డి పులి శరత్ బాబు, పంచాయతీ కార్యదర్శి స్టాలిన్ బాబు పాల్గొన్నారు.

స్వతంత్ర అభ్యర్థిగా భాగ్యలక్ష్మి

రైతే రాజు నినాదంతో ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - మార్కాపురం

ఇటీవల కాలంలో పట్టణంలో ఫ్లెక్సీలతో ప్రజలను ఆలోచింపజేసిన రైతు బిడ్డ రావెళ్ల భాగ్యలక్ష్మి ఎట్టకేలకు స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగనున్నారు. తొలుత ఆమె శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామిని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మంది, మార్బలం, హట్టహాసాలు లేకుండా గడప గడపను తిరుగుతానని ఆమె వెల్లడించారు. ఎన్నికల నిబంధనలు పాటిస్తూ ప్రచారం నిర్వహిస్తానని తెలిపారు. ప్రతి గ్రామంలో స్వతంత్ర అభ్యర్థిగా ప్రచారం నిర్వహించి తన సత్తా చాటుకుంటానని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుత రాజకీయాల్లో రైతు బిడ్డ భాగ్యలక్ష్మి ఎంతవరకు పోటీ ఇస్తారోనేది వేచి చూడాల్సి ఉంది.



స్వతంత్ర అభ్యర్థిగా రైతు బిడ్డ భాగ్యలక్ష్మి ప్రచారం ప్రారంభం



నూతన దంపతులను ఆశీర్వదిస్తున్న మంత్రి

వివాహ వేడుకల్లో మంత్రి సురేష్

ప్రజాశక్తి - శింగరాయకొండ

స్థానిక శ్రీసాయి శ్రీనివాస ఫంక్షన్‌హాల్‌లో మండలంలోని మూలగుంటపాడుకు చెందిన లింగారెడ్డి ప్రసాద్‌రెడ్డి కుమార్తె వివాహానికి మున్సిపల్, పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ హాజరై నూతన వధూవరులను గురువారం ఆశీర్వదించారు. ఆయన వెంట వైస్ ఎంపీపీ, మండల వైసీపీ అధ్యక్షులు సామంతుల రవికుమార్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

జాతీయ స్థాయి కబడ్డీ జట్టుకు పాకల విద్యార్థిని ఎంపిక

ప్రజాశక్తి - శింగరాయకొండ

జాతీయ స్థాయి సబ్ జూనియర్ బాలికల కబడ్డీ జట్టుకు మండలంలోని పాకల జెడ్‌పి హై స్కూల్ విద్యార్థిని ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం డివిఎస్ ప్రసాద్ తెలిపారు. పాకల విద్యార్థిని కె సిపోరా ఫిబ్రవరి 21 నుంచి 23వరకు పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో జరిగిన 49వ ఆంధ్ర రాష్ట్ర అంతర జిల్లాల సబ్ జూనియర్ బాలికల కబడ్డీ పోటీల్లో ప్రతిభ కనబరచి ఆంధ్ర ప్రదేశ్ జట్టుకు ఎంపికైందని వ్యాయామ ఉపాధ్యాయులు పి హజరత్తయ్య తెలిపారు. ఎంపికైన విద్యార్థిని మార్చి 31నుంచి ఏప్రిల్ 3వరకు బీహార్ రాష్ట్రంలోని పాట్నా నగరంలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినిని రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు జి వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి యలమంచిలి శ్రీకాంత్, జిల్లా కబడ్డీ అధ్యక్షులు ఎన్ అర్జునరావు, కార్యదర్శి ఆమంచి వెంకటేశ్వరరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి చెరుకూరి పుల్లయ్య, కబడ్డీ క్రీడాకారులు పి రామచంద్రరావు, టి పద్మారావు, ఎన్ శ్రీనివాసరెడ్డి, బి సోమిరెడ్డి, ఎం కోటేశ్వరరావు, కె రమణారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, పూర్వ విద్యార్థుల అసోసియేషన్ సభ్యులు అభినందించారు.



విద్యార్థిని కె సిపోరా




పాండురంగాపురంలో కోన రఘుపతి ప్రచారం

తీర గ్రామాల్లో 'కోన' ప్రచారం

ప్రజాశక్తి - బాపట్ల

ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చి సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు చేసిన సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని తిరిగి గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని ఎంఎల్ఎ కోన రఘుపతి అన్నారు. మండలంలో తీర ప్రాంత గ్రామాలైన ఆడవిపల్లిపాలెం, పాండురంగాపురం గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగునీరు, త్రాగునీటి సమస్య పరిష్కారానికి మరింత పకడ్బందీగా ప్రణాళిక రూపొందిస్తామని అన్నారు. బాపట్లను జిల్లా కేంద్రంగా అభివృద్ధి చేసినట్లు చెప్పారు. ఐదేళ్లగా అమలు చేసిన సంక్షేమ పథకాలను గుర్తు చేసుకోవాలని కోరారు. ప్రతి కుటుంబానికీ రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం కోసం మూడోసారి ఎంఎల్ఎ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చిన తనను గెలిపించాలని కోరారు.


వైసీపీలో చేరుతున్న నాయకులు

వైసీపీలో చేరిక

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పెద్దారవీడు మండలంలోని టిడిపి నేత చిలకా ఇజ్రాయేలు గురువారం యర్రగొండ పాలెంలోని వైసీపీ కార్యాలయంలో వైసీపీలో చేరారు. ఆయనతో పాటు టిడిపి నుంచి 35 కుటుంబాల వారు వైసీపీలో చేరారు. నియోజక వర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పెద్దారవీడు జడ్పిటిసి ఏరువ చలమారెడ్డి, వైసీపీ నాయకులు సింగా ప్రసాద్, త్రిపురాంతకం జడ్పిటిసి మాకం జాన్‌పాల్, వైపాలెం జడ్పిటిసి చేదూరి విజయభాస్కర్, పుల్లలచెరువు వైస్ ఎంపిపి లింగంగుంట్ల రాములు, సర్పంచ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మాదిగలను వంచించిన సీఎం జగన్

ప్రజాశక్తి-కనిగిరి

జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి రాక ముందు వర్గీకరణకు అనుకూలంగా మాట్లాడటమే కాకుండా వర్గీకరణ అనేది తండ్రి వైస్సార్ చివరి కోరిక అని ఆరోజు మాట ఇచ్చి అధికారంలోకి వచ్చాక వర్గీకరణ గురించి మాట్లాడకుండా మాదిగ జాతిని వంచించడం ఒక్క జగన్మోహన్‌రెడ్డికే దక్కిందని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మున్నంగి నాగరాజు అన్నారు. ప్రకాశం జిల్లా కనిగిరి పట్టణంలోని అమరావతి గ్రౌండ్స్‌లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి ఎమ్మార్పీఎస్ సంఘీభావం తెలియజేస్తూ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వచ్చాక దళితులపై దాడులు పెరిగిపోయాయని అన్నారు. జగన్ పైకి ఒకలాగా కనిపిస్తూ లోపల దళితులను అణగదొక్కడమే ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. ఈ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి అంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఉగ్ర నరసింహారెడ్డి కంకణం కట్టుకుని సేవ చేస్తున్నాడన్నారు. కనిగిరి నియోజకవర్గంలో మాదిగల తలరాత మారాలంటే ఉగ్ర నరసింహారెడ్డి గెలవాలని, మాదిగలు అందరూ ఐకమత్యంతో ఉగ్ర నరసింహారెడ్డిని గెలిపించి చంద్రబాబుకు కానుకగా ఇవ్వాలని అన్నారు. ఉగ్రనరసింహారెడ్డి గెలుపు మాదిగలకు మలుపు అంటూ ఎమ్మార్పీఎస్ సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు జలదంకి నరసింగరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆదిమూలపు ప్రకాశం మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు నేలపాటి రాజు, ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షుడు తొరేటి ఆనంద్ మాదిగ, నియోజకవర్గ అధ్యక్షుడు రావినూతల కోటయ్య మాదిగ, బీజేపీ నాయకులు శ్రీనివాసులురెడ్డి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.


డాక్టర్ ఉగ్రకి సంఘీభావం తెలుపుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు


కార్యక్రమంలో పాల్గొన్న ఫుడ్ సేఫ్టీ అధికారులు

కల్తీకి పాల్పడితే కఠిన చర్యలు

ప్రజాశక్తి-వేటపాలెం

ఆహార పదార్థాలలో కల్తీకి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఫుడ్ సేఫ్టీ అధికారి ప్రణీత్ కుమార్ అన్నారు. ఫుడ్ సేఫ్టీపై గురువారం స్థానిక వాసవీ కన్యకపరమేశ్వరి ఆలయంలో వ్యాపారులకు ఆహార భద్రతపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రణీత్ కుమార్ మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు. లేనిపక్షంలో అపరాధ రుసుం విధిస్తామని తెలిపారు. కల్తీ ఆహారం ద్వారా ఏ వ్యక్తికైనా ప్రాణహాని జరిగితే రూ.10 లక్షల జరిమానా విధిస్తామని తెలిపారు. ఆహార పదార్థాల అమ్మకాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఫుడ్ సేఫ్టీ ట్రైనర్ ప్రవీణ్ కుమార్, ఫోస్టాక్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కే సురేంద్ర పాల్గొన్నారు.


ఎరిక్షన్‌బాబు సమక్షంలో టిడిపిలో చేరుతున్న కార్యకర్తలు

టీడీపీలో చేరిక

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పుల్లలచెరువు మండలం అక్కపాలెం గ్రామంలోని పది వైసీపీ కుటుంబాలు టిడిపిలో చేరాయి. వీరంతా గురువారం యర్రగొండపాలెంలోని టిడిపి కార్యాలయానికి వచ్చి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు సమక్షంలో టీడీపీలో చేరారు. ఆయన పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. టీడీపీలో తగిన గౌరవం, గుర్తింపు కల్పిస్తామని ఎరిక్షన్‌బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ పయ్యావుల ప్రసాద్, నాయకులు బివి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఇల్లిల్లూ తిరిగి ప్రచారం నిర్వహిస్తున్న బిఎన్ విజయకుమార్

ఇనమనమెళ్లూరులో 'బాబు ష్యూరిటీ'

ప్రజాశక్తి-మద్దిపాడు

మండల పరిధిలోని ఇనమనమెళ్లూరు గ్రామంలో గురువారం రెండోరోజు బాబు ష్యూరిటీ -భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంతనూతలపాడు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బిఎన్ విజయ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్లకు నియోజకవర్గంలో ఉన్నానని, వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తనకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మండవ జయంత్ బాబు, అడకా స్వాములు, గ్రామ అధ్యక్షులు నైనాల భావన్నారాయణ, యూనిట్ ఇన్‌చార్జి దొప్పా శేషయ్య, జనసేన మండల అధ్యక్షులు నున్న బాల సుబ్రహ్మణ్యం, మాజీ ఎంపీటీసీ మందపల్లి శ్రీను, బూత్ ఇన్‌ఛార్జులు దొప్పా సుబ్బారావు, భీమవరపు శ్రీనివాసరావు, ఉప్పుగుండూరి వీరాంజనేయులు, గంగవరపు ప్రసన్న కుమార్, గంగోలు శ్రీను, గంగవరపు జోసఫ్, జనసేన అధ్యక్షులు గుద్దేటి సురేష్‌బాబు, మాదాసు ఉమామహేశ్వరరావు, నైనాల మురళీకృష్ణ, వెంకంశెట్టి అనిల్, సింగంశెట్టి హరికృష్ణ, రామిశెట్టి ప్రసాదరావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: పెద్దదోర్నాల మండలంలోని హసనాబాద్ గ్రామంలో గురువారం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వంలో యువతను ఐటి ఉద్యోగులుగా, ప్రభుత్వ ఉద్యోగులుగా, పారిశ్రామికవేత్తలుగా చేసిన ఘనత చంద్రబాబుదేనన్నారు. వైసీపీ ప్రభుత్వంలో యువతను మద్యం దుకాణాలలో చిరుద్యోగులను చేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డిది అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ఏరువ మల్లికార్జునరెడ్డి, నాయకులు అంబటి వీరారెడ్డి, దొడ్డా శేషాద్రి, షేక్ మాబు తదితరులు పాల్గొన్నారు.


న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న దృశ్యం

నిడమానూరులో న్యాయవిజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండలంలోని నిడమానూరులో గురువారం ఒంగోలు ఇందిరా ప్రియదర్శిని న్యాయ కళాశాల ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. రానున్న ఎన్నికల్లో ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా తమ ఓటుహక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇందిరా ప్రియదర్శిని న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ కాంత్ రాజ్ కుమార్, సెక్రటరి అండ్ కరస్పాండెంట్ సివి రామకృష్ణ, తహశీల్దార్ ఏ శ్రీనివాసరావు, విశ్రాంత ఏఎస్‌పి సుంకర సాయిబాబు, ఎంపిడిఓ మహాలక్ష్మి, ఎస్ఐ బ్రహ్మనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు నమోదుపై అవగాహన

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలం పాత శింగరాయ కొండ గ్రామ పంచాయతీలో గురువారం నాడు ఓటు హక్కుపై అంగన్‌వాడీ కార్యకర్తలు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సూపర్‌వైజర్ నాగలక్ష్మి ఆధ్వర్యంలో 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.


అవగాహన కల్పిస్తున్న అంగన్వాడీలు


పోలింగ్ స్టేషన్లను పరిశీలిస్తున్న జెసి గోపాలకృష్ణ

పోలింగ్ స్టేషన్ల పరిశీలన

ప్రజాశక్తి-మద్దిపాడు: మండల పరిధిలోని పలు గ్రామాలలోని పోలింగ్ స్టేషన్లను జెసి ఆర్ గోపాలకృష్ణ గురువారం పరిశీలించారు. దొడ్డవరం, పెద్దకొత్తపల్లి, లింగంగుంట, మద్దిపాడులో గల పోలింగ్ స్టేషన్లను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అదే విధంగా చెక్ పోస్టులను తనిఖీ చేశారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి వెంటనే తీసుకురావా లన్నారు. జెసి వెంట తహశీల్దారు అనురాధ, ఎండిఓ శ్రీహరి, రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీలు ఉన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్టాపన

ప్రజాశక్తి-చీమకుర్తి

మండలంలోని పాటిమీదపాలెంలో శ్రీఅభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి జిల్లా నలుమూలల నుంచి వేలాదిమంది ప్రజలు తరలివచ్చారు. యద్దనపూడి మండలం పూనూరుకు చెందిన మూలంరాజు రాజ్‌కుమార్ శర్మ పర్యవేక్షణలో గత నాలుగు రోజులుగా పూజాది కార్యక్రమాలు జరిగాయి. ప్రతిష్టాపన కార్యక్రమంలో మహాకుంభాభిషేకం, మహాపూర్ణాహుతి అలంకరణ, యంత్రస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొని విశేష పూజలు నిర్వహించారు. భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో విగ్రహ ప్రతిష్టాపన కమిటీ నాయకులు సింగం నాగిరెడ్డి, మూలె రమణారెడ్డి, మూలె పేరిరెడ్డి, కుమ్మిత వెంకారెడ్డి, క్రిష్టిపాటి శివారెడ్డి, క్రిష్టిపాటి నాగిరెడ్డి, క్రిష్టిపాటి కృష్ణారెడ్డి, క్రిష్టిపాటి భాస్కరరెడ్డి, క్రిష్టిపాటి బక్కిరెడ్డి, గుజ్జుల రమణారెడ్డి, క్రిష్టిపాటి శేఖరరెడ్డి పాల్గొన్నారు.


విగ్రహ ప్రతిష్టాపన చేస్తున్న ప్రతినిధులు

ఓటు హక్కును వినియోగించుకోవాలి: డిఎస్‌పి

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఒంగోలు డిఎస్‌పి ఎం కిషోర్‌బాబు మండలంలోని అమ్మనబ్రోలు, కనపర్తి, రాపర్ల, మాచవరం, నాగులుప్పలపాడు తదితర గ్రామాల్లో గురువారం పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ప్రజలతో అక్కడి పరిస్థితులపై సమీక్షించారు. రానున్న ఎన్నికల్లో తమఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలన్నారు. పోలీస్ శాఖ అండగా ఉటుందని భరోసా కల్పించారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేలా గ్రామస్తులు సహకరించాలని కోరారు. గ్రామాలలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లోని ప్రజలకు ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై అవగాహన కల్పించారు. కొట్లాటలకు దూరంగా ఉండాలని, అందరూ సోదర భావంతో మెలగాలని సూచించారు. గ్రామాల్లో అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వసతులు ఏర్పాటు చేయాలని ఎన్నికల సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బ్రహ్మనాయుడు, సర్వేయరు నందయ్య, విఆర్ఓ భాగ్యారావు, నాగులుప్పలపాడు ఎస్ఐ బ్రహ్మనాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.


పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న డిఎస్‌పి

48 మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి-మద్దిపాడు

48 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ మహేష్ తెలిపారు. గురువారం స్టేషన్ ఆవరణలో వివరాలను వెల్లడించారు. ఏడుగుండ్లపాడు అగ్రిగోల్డ్ కాలనీకి చెందిన తలకాయల సునీత (భర్త బాబురావు) వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన 48 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేష్ తెలిపారు.



వైద్యశిభిరంలో మాట్లాడుతున్న కోఆర్డినేటర్ ఎం జోత్స్న

ప్రత్యేక అవసరాల నిర్ధారణ శిబిరం

ప్రజాశక్తి - అద్దంకి

స్థానిక ప్రాథమికోన్నత పాఠశాల (సత్రంబడి) నందు సమగ్ర శిక్ష రాష్ట్ర కార్యాలయం ఆదేశాల మేరకు సహిత విద్య - సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ఉచిత ఉపకరణాల నిర్ధారణ వైద్య శిభిరం గురువారం నిర్వహించారు. సహిత విద్య జిల్లా సమన్వయకర్త మాట్టా జ్యోత్స్న మాట్లాడారు. నియోజకవర్గ స్థాయిలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ఇక్కడ నిర్ధారణ వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. వీరిలో 201మంది ఉపకరణాలు అందుకొనుటకు అర్హులుగా గుర్తించారని తెలిపారు. వారికి త్వరలోనే ఉపకరణాలు అందజేస్తామని అన్నారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు భవిత కేంద్రాలు ఒక వరం లాంటివని అన్నారు. సభకు ఎంఇఒ డి గంగాధరరావు, బి సుధాకరరావు అద్యక్షత వహించారు. ఆడియాలజిస్టు డాక్టర్ ఎన్ నివేదిత, ఆప్టో మెట్రిస్ట్ డాక్టర్ జి లాస్య యాదవ్, సైకాలజిస్టు డాక్టర్ టి నాగకొటేశ్వరరావు, ఫీజియోథెరపిస్టు డాక్టర్ కె చైతన్య, ఇందిరాప్రియదర్శిని వైద్యనిర్ధారణ పరీక్షలు చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం ఇట్టా రామారావు, ఐఈఆర్‌టీ కొంగల శ్రీనివాసు, పాలపర్తి యోనా, రమణారెడ్డి, బాబురావు, గంగాధర్, కొండయ్య, ఫిలిప్‌రెడ్డి పాల్గొన్నారు.



ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న ఓబయ్య

ఉపాధి పనుల పరిశీలన

ప్రజాశక్తి - పర్చూరు

ప్రాజెక్ట్ డైరక్టర్ ఎస్ రాజేష్ చీరాల క్లస్టర్‌లోని పర్చూరు మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను తనిఖీ నిమిత్తం చిన్న నందిపాడు పంచాయతీలో పంట కాలువ పూడిక తీయుట పనులను ఎపిఒ ఓబయ్య గురువారం తనిఖీ చేశారు. మస్టర్ వెరిఫికేషన్, ఎన్ఎంఎంఎస్ యాప్‌లో హాజరును పరిశీలించారు. వేతనం రూ.272 పడేవిధంగా పనిచేయాలని సూచించారు. పనిలోకి వచ్చిన అందరూ వంద రోజులు పూర్తి చేయాలని చెప్పారు. పని ప్రదేశాల్లో సౌకర్యాలు కల్పించాలని సిబ్బందికి సూచించారు. ఎపిఒ, ఇజిఎస్ సిబ్బంది హాజరయ్యారు. ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు.

3 నుంచి పింఛన్లు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్



ఎంపిడిఒ గొరికపూడి నితిన్

ప్రతి నెల 1వ తేదీ పంపిణి చేసే వైఎస్ఆర్ పెన్షన్ కానుక ఏప్రిల్ నెలలో 3రోజులు ఆలస్యం కానుందని ఎంపిడిఓ గొరికపుడి నితిన్ గురువారం తెలిపారు. ఈ నెల 31న ఆదివారం ఆర్థిక సంవత్సరం ముగుస్తుందని, మరుసటి రోజు ఏప్రిల్ 1న బ్యాంకులకు సెలవు కావడంతో 2న పింఛన్ల బడ్జెట్‌ను ప్రభుత్వం బ్యాంకులకు విడుదల చేస్తుందని తెలిపారు. అదే రోజు సచివాలయాల కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు బ్యాంకుల నుంచి నగదు డ్రా చేసి మరుసటి రోజు అంటే 3నుంచి ఫించన్ దారులకు పంపిణి చేయనున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని ఫించన్ దారులు గమనించాలని కోరారు.

పిన్నిబోయినవారిపాలెంలో అదుపులో అతిసార

ప్రజాశక్తి - బాపట్ల

తూర్పు పిన్నిబోయినవారిపాలెంలో అతిసార అదుపులోనే ఉందని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ఎస్ విజయమ్మ తెలిపారు. గ్రామంలో అతిసార బారిన పడిన బాధితులను ఆమె గురువారం పరామర్శించారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో అతిసార పూర్తి స్థాయిలో అదుపులో ఉందని అన్నారు. గురువారం ఒక్క కేసు మాత్రమే నమోదైందని అన్నారు. అప్పికట్ల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామంలో ఉచిత వైద్య శిబిరం కొనసాగుతూనే ఉందని అన్నారు. అక్కడి వైద్యులు ఉస్మాన్‌తో పాటు 24గంటలు విధులు నిర్వర్తించే విధంగా వైద్యాధికారులు, సిబ్బందిని నియమించామని అన్నారు. గ్రామంలో రక్షిత మంచినీటి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. నీటికి సంబంధించి నమూనాలను పరీక్షలకు పంపామని అన్నారు. దీనికి సంబంధించి ఈఒపీఆర్డి పులి శరత్ బాబుతో మాట్లాడారు. నీటి నమూనాలు, ఆహార నమూనాలు పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపినట్లు శరత్ బాబు తెలిపారు. ఆమె వెంట వైద్యారోగ్య శాఖ రాష్ట్ర సంయుక్త సంచాలకులు డాక్టర్ మోహన్ కృష్ణ, అంటు వ్యాధుల విభాగం సూపర్ వైజర్ జి రవికుమార్, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



బాధితుడిని పరామర్శిస్తున్న డిఎంహెచ్ఒ విజయమ్మ

బ్యాంకు అధికారులు సహకరించండి

ప్రజాశక్తి - పర్చూరు

ఎన్నికల రిటర్నింగ్ అధికారి, బాపట్ల ఆర్‌డిఒ జి రవీందర్ అధ్యక్షతన నియోజకవర్గం పరిధిలోని బ్యాంకు సిబ్బందికి మైక్రో అబ్జర్వర్స్‌గా డ్యూటీ వేస్తారని, డ్యూటీ నిర్వహించే అధికారులు సక్రమంగా నిర్వహించాలని కోరారు. స్థానిక తహాశీల్దారు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆర్ఒ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఆరు మండలాల పరిధిలో 40వరకు బ్యాంకులు ఉన్నాయని, ఈ బ్యాంకుల్లోని సిబ్బందికి ఎన్నికల విధులు వస్తాయని తెలిపారు. మైక్రో అబ్జర్వర్‌కు ఇచ్చే చెక్‌లిస్ట్‌పైన అవగాహన కలగి ఉండాలని చెప్పారు. ఎన్నికల నిబంధనలు అమలులో బ్యాంకు అధికారులు సహకరించాలని కోరారు. బ్యాంకు లావాదేవీలపై ఎన్నికల నిబంధనల్లో భాగంగా ఆదాయపన్ను శాఖ పరిశీలన చేస్తాయని తెలిపారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారంమే బ్యాంకు అధికారులు సహకరించాలని తెలిపారు. ఎన్నికల కమిషన్ ఈ పాటికే బ్యాంకులకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. సమావేశంలో పర్చూరు, మార్టూరు, కారంచేడు ఎఇఆర్ఒలు సిహెచ్ సుబ్బయ్య, పి సంధ్యశ్రీ, మెహర్ బాబు, ఎన్నికల డిప్యూటి తహాశీల్దారు సూర్యనారాయణ పాల్గొన్నారు.



సమావేశంలో ఆర్‌డిఒ, ఆర్ఒ జి రవీంధర్

చైతన్య గోదావరి బ్యాంకు శాఖ ప్రారంభం

ప్రజాశక్తి - బాపట్ల

చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు బ్యాంక్ సేవలను మరింత విస్తృత పర్చి ఖాతాదారులకు మరిన్ని సేవలు అందించేందుకు పట్టణంలోని రైలుపేటలోని కోటవారివీధిలో శాఖను ప్రారంభించినట్లు బ్యాంక్ చైర్మన్ టి కామేశ్వరరావు అన్నారు. బ్యాంక్ శాఖను గురువారం ప్రారంభించిన అనంతరం ఆయన ఖాతాదారులను ఉద్దేశించి మాట్లాడారు. మార్కెట్ పరిస్థితులకు అతీతంగా సమాజంలో అన్నివర్గాల వినియోగదారులకు ఆర్థికంగా ప్రయోజనం చేకూర్చేందుకు తమ బ్యాంకు మెరుగైన సేవలు అందిస్తుందని తెలిపారు. విదేశాల్లో ఉన్నత చదువుల కోసం బ్యాంకు గడిచిన రెండేళ్ళలో 550మంది గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు రూ.70కోట్ల మేర విద్యా రుణాలు అందించినట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమం కోసం తీసుకు వచ్చిన పథకాలను అమలు చేయడంలో బ్యాంక్ నిర్విరామ కృషి చేస్తుందని వివరించారు. ఖాతాదారుల అవసరాలకు తగ్గట్లుగా రుణాలు అందుబాటులోకి తేవడంతో ఎనిమిది జిల్లాల్లో 27లక్షల మంది ఖాతాదారుల ద్వారా బ్యాంకు రూ.22వేల కోట్ల వ్యాపారం సాధించిందని తెలిపారు. కార్యక్రమంలో రైలుపేట వాసులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.



బ్యాంకు శాఖను ప్రారంభిస్తున్న కామేశ్వరరావు

చైతన్యంతో ఓటు వేయాలి



సభలో మాట్లాడుతున్న ఆర్ఒ జి రవీంధర్

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని నాగులపాలెం గ్రామంలో ఓటరు అవగాహనా సదస్సు గురువారం నిర్వహించారు. ప్రతి ఓటరు చైతన్య వంతంగా ఓటు చేయాలని ఆర్ఒ జి రవీందర్ కోరారు. ఎవ్వరూ ఓటు వేయకుండా ఉండరాదని, ఓటు వేయడం ఒక బాధ్యతని తెలిపారు. ప్రలోభాలకు లొంగి ఓటు వేయకుండా, మంచి వ్యక్తిత్వంతో ఓటు హక్కును వినియోగించుకోవాలని చెప్పారు. సమావేశంలో ఎఆర్ఒ సిహెచ్ సుబ్బయ్య, ఎంపిడిఓ శ్రీవాసరెడ్డి, ఎస్‌విఇఇపి అధికారులు ప్రిన్సిపల్ చింపారెడ్డి, పంచాయితీరాజ్ ఇఒ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి, విఆర్ఒ, రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ పాల్గొన్నారు.

యద్దనపూడి : మండలంలోని యనమదల గ్రామంలో తహాశీల్దారు ఆధ్వర్యంలో ఓటు విలువపై అవగాహన ర్యాలీ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహాశీల్దారు నాగరాజు మాట్లాడుతూ ప్రతి ఓటరు తమ ఓటును స్వేచ్ఛగా వినియోగించుకొని ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహాశీల్దారు విష్ణు ప్రసాద్, విఆర్ఒ సత్యం, బిఎల్ఒలు, విఆర్ఎలు పాల్గొన్నారు.



యద్దనపూడిలో ఓటరు అవగాహన ర్యాలీ



మాట్లాడుతున్న నరేంద్ర వర్మ

31న చంద్రబాబు రోడ్ షో

ప్రజాశక్తి - బాపట్ల

నియోజకవర్గంలో ఈ నెల 31న టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు రోడ్ షో జరుగుతుందని టిడిపి కూటమి అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అవినీతి పరుడిని ఇంటికి పంపి బాపట్ల నియోజకవర్గాన్ని అవినీతి రహితంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని నరేంద్రవర్మ అన్నారు. విలువలతో కూడిన రాజకీయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. బాపట్ల పార్లమెంటు టిడిపి అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్ మాట్లాడుతూ రెండు లక్షల ఓట్ల మెజారిటీతో తాము గెలుపొందుతామని అన్నారు. పార్లమెంటు పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో టిడిపికి సానుకూలంగా ఉందని అన్నారు. సమావేశంలో యార్లగడ్డ లక్ష్మీ నారాయణ, జనసేన ఇన్‌ఛార్జి నామన శివన్నారాయణ, టిడిపి పార్లమెంట్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి తాడికొండ దయాబాబు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయ ప్రకాష్ నారాయణ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి సలగల రాజశేఖర్ బాబు, టిడిపి పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీను, విన్నకోట వీరయ్య నాయుడు, షేక్ కరిముల్లా, దాసరి యేసుబాబు, హుస్సేన్ బేగ్ (దాదా), మామిడి రమేష్ కుమార్, తోటకూర శ్రీనివాసరాజు, సాంబ శివారెడ్డి, కొమ్మినేని సూర్యనారాయణ పాల్గొన్నారు.



బదిరుల పాఠశాలకు కుక్కర్ అందజేస్తున్న దాతలు

రైస్‌కుక్కర్ బహుకరణ

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని నాగులపాలెం ఎస్ఎన్ఆర్ఎ బధిరుల పాఠశాలకు నల్లమోతు సింగమ్మ జ్ఞాపకార్థం రూ.16వేల విలువైన ఎలక్ట్రిక్ రైస్ కుక్కర్ గురువారం అందజేశారు. ఆమె అల్లుడు కుమార్తె వై వీరయ్య చౌదరి, సుకన్య పాఠశాల హెచ్ఎం ఎన్ అనూషకు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రతినిధి కె ఆంజనేయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జనసేన నాయకులు నామన

హామీల అమలులో 'కోన' విఫలం

ప్రజాశక్తి - బాపట్ల

ఎంఎల్ఎ కోన రఘుపతి 2019ఎన్నికల్లో చేసిన వాగ్దానాలు అమలు చేయడంలో విఫలమయ్యారని జనసేన ఇన్‌ఛార్జి నామన వెంకట శివ నారాయణ ఆరోపించారు. స్థానిక జనసేన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హామీలు నెరవేర్చకుండా తిరిగి ఎన్నికల్లో ప్రచారం చేయడం ఏమిటని ప్రశ్నించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టంను నిర్మించే దిశగా కృషి చేస్తానని గత ఎన్నికల్లో రఘుపతి చేసిన వాగ్దానాల్లో ఒకటని అన్నారు. ఎన్ని పూర్తి చేశారో ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత ఆయనపై ఉందని అన్నారు. సమావేశంలో బాపట్ల, పీవీ పాలెం మండలాల నాయకులు దాసరి ఏసుబాబు, హుస్సేన్ బేగ్, ఆరమల్ల సుజిత్, షేక్ కరిముల్లా, షేక్ ఆసిఫ్, షేక్ మున్నా, అన్సారి, నామన శ్యామ్ కుమార్ పాల్గొన్నారు.



దుద్దుకూరులో ఓటు హక్కుపై అవగాహన దృశ్యం

ఓటు హక్కుపై అవగాహన

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

రానున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా మండలంలోని దుద్దుకూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో స్వీప్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. తహశీల్దారు ఎం ప్రమీల మాట్లాడుతూ 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావాలని చెప్పారు. అనంతరం విద్యార్థులు మానవ హారంగా ఏర్పడి ఓటు విలువను తెలిపే నినాదాలు చేశారు. కార్యక్రమంలో సెక్టోరల్ ఆఫీసర్ హౌసింగ్ ఎఇ రామకృష్ణ, పాఠశాల హెచ్‌ఎం నారాయణం శ్రీనివాసరావు, ఎఎస్‌ఓ జె పుష్పలత, వీఆర్‌ఓ ఎన్ శేషతల్పసాయి పాల్గొన్నారు.



తోకలవానిపాలెంలో పోలీసుల కవాతు

తోకలవానిపాలెంలో పోలీసు కవాతు

ప్రజాశక్తి - కొల్లూరు

రానున్న ఎన్నికలు దృష్టిలో పెట్టుకుని ప్రజలు స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవడానికి, ప్రశాత వాతావరణం ఉండాలని సూచనగా మండలంలోని కిష్కిందపాలెం, తోకలవానిపాలెం గ్రామాల్లో బిఎస్‌ఎఫ్ పోలీసులు గురువారం కవాతు నిర్వహించారు. ర్యాలీలో ఎస్‌ఐ రవీంద్రారెడ్డి, పోలీసులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

వైసిపి పాలనలో సంక్షేమం

ప్రజాశక్తి-దర్శి

రానున్న ఎన్నికల్లో వైసిపికి ఓటు వేసి గెలిపించాలని వైసిపి దర్శి ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ ఎంఎల్‌ఎ డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి కోరారు. వివిధ గ్రామాల నాయకులతో ఆయన గురువారం మాట్లాడారు. మండలంలోని బండివెలిగండ్ల, కట్టసింగనపాలెం, గంగపాలెం గ్రామాల్లో మన ఊరికి మన శివన్న కార్యక్రమం నిర్వహించారు. జెడ్‌పి చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలన్నీ పేదలకు అందాలంటే వైసిపికి పట్టం కట్టాలన్నారు. ఆయా గ్రామాల్లో మహిళలు పూలుజల్లుతూ స్వాగతం పలికి హారతులు పట్టారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు అంజయ్య, వెంకటేశ్వర్లు, రామిరెడ్డి, వైసిపి మండల అధ్యక్షుడు వెన్నపూస వెంకటరెడ్డి పాల్గొన్నారు.

దళితుల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - యర్రగొండపాలెం

దళితుల అభివృద్ధికి సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కృషి చేశారని జడ్పిటిసి చేదూరి విజయభాస్కర్ పేర్కొన్నారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో దళిత ప్రజా ప్రతినిధులు, నాయకులతో గురువారం సమావేశం నిర్వహించారు. లక్షలాది మంది దళిత పిల్లలకు ప్రపంచ స్థాయి ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో లింగంగుంట్ల రాములు, పుల్లలచెరువు ఎంపిపి కందుల వెంకటయ్య, చేదూరి కన్నా, ఎఎంసి వైస్ చైర్మన్ కొర్రపోలు జయరాజు, పాస్టర్స్ ప్రెసిడెంట్ ఎస్ సుందరరావు, ఎస్సీ సెల్ సెక్రటరీ జి జాన్, ఎంపిటిసి కె గురవయ్య, డి అన్వేష్, సింగా ప్రసాద్ పాల్గొన్నారు.

మంత్రి నాగార్జున ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - నాగులుప్పలపాడు

మండలంలో నిడమానూరు, హనుమాపురం, కావూరోరిపాలెం, చేకూరపాడు తదితర గ్రామాల్లో సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి, సంతనూతలపాడు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి డాక్టర్ మేరుగు నాగార్జున ఎన్నికల ప్రచారం గురువారం నిర్వహించారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. రానున్న ఎన్నికల్లో తనను ఆదరించాలని కోరారు. ఈసందర్భంగా నాయకులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన పరిచయ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ మారెళ్ళ బంగారుబాబు, మాదిగ కార్పోరేషన్ రాష్ట్ర చైర్మన్ కొమ్మూరి కనకారావు, వాణిజ్యవిభాగపు



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న మంత్రి నాగార్జున

రాష్ట్ర కార్యదర్శి నలమలపు కృష్ణారెడ్డి, పి శ్రీమన్నారాయణ, పి పరందామిరెడ్డి, సర్పంచ్ వడ్డిముక్కల శ్రీనివాసరావు, రమణారెడ్డి, పోలినేని కోటయ్య పాల్గొన్నారు.

రాఘవేంద్ర స్కూల్‌లో వీడ్కోలు వేడుకలు

ప్రజాశక్తి - చీరాల

విద్యార్థి జీవితంలో పాఠశాల విద్య అత్యంత కీలకమైనదని రాఘవేంద్ర ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ప్రిన్సిపల్ గవిని మణి కుమార్ అన్నారు. పాఠశాల పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు అభినందన సభలో ఆయన మాట్లాడారు. ప్రతి విద్యార్థికీ జీవితంలో అత్యంత కీలకమైన మలుపు 10వ తరగతితోనే ప్రారంభం అవుతుందని అన్నారు. ఏ వ్యక్తి అయినా జీవితంలో ఉన్నత స్థాయి చేరుకోవాలంటే 10వ తరగతి కీలకమని అన్నారు. అప్పుడే విద్యార్థికి ఉన్నటువంటి ఆకాంక్షను బట్టి ఉన్నత విద్యకు మార్గం ఏర్పడుతుందని అన్నారు. ఆ మార్గాన్ని తానే ఎంచుకోవాల్సి ఉంటుందని అన్నారు. ఆనవాయితీగా పాఠశాల స్థాయిలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు 10వ తరగతి చదువుతూ పాఠశాలను విడిచి వెళ్లే విద్యార్థులను అభినందిస్తూ వీడ్కోలు సభ ఏర్పాటు చేస్తారని అన్నారు. విద్యార్థులకు దిశ, నిర్దేశం చేస్తూ వీడ్కోలు పలికే సందర్భం జీవితంలో మర్చిపోలేనిదని అన్నారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని



భానును సన్మానిస్తున్న ప్రిన్సిపాల్ గవిని మణి

ఉపాధ్యాయులు ఆశీర్వదించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులకు జ్ఞాపిక, ప్రశంసా పత్రాలు, బహుమతులను అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈసందర్భంగా బాపట్ల జిల్లా సైన్స్ కో ఆర్డినేటర్ పవని భానుచంద్రమూర్తిని సన్మానించారు. కార్యక్రమంలో ఉమా మహేశ్వరరావు, నక్కల శ్రీనివాసరావు, పావని, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

నూరు బాషా సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ మీరావలి ఆధ్వర్యంలో వారి తండ్రి హెూటల్ మస్తాన్ 21వ వర్ధంతి సందర్భంగా శివం పౌండేషన్ నిర్వహణలో అనాథలకు అన్నదానం తోపాటు చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ సమాజం సమతుల్యత కావాలంటే పేదలకు సహాయం అందించాలనీ, తద్వారా అభివృద్ధిలో వారు భాగస్వామ్యం ఉంటుందన్నారు. ఒంగోలు సంతపేటలోని శివం నిత్య అన్నదాన క్షేత్రంలో షేక్ మస్తాన్ (మస్తాన్ హెూటల్) జ్ఞాపకార్థం వారి కుమారుడు మీరావలి ఆధ్వర్యంలో ఒకరోజు మూడు పూటలా పౌష్టికాహారంతో కూడిన భోజనం అందించారు. కార్యక్రమాల్లో నూర్ భాషా సంఘ నాయకులు షేక్ మీరా మొహిద్దిన్. శివం ఫౌండేషన్ చైర్మన్ గొల్లపూడి శ్రీహరి. షేక్ మస్తాన్. హజరత్. కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఉగ్ర

అభివృద్ధికి ప్రత్యేక కృషి చేయాలి

ప్రజాశక్తి - సిఎస్ పురం

మండలంలో టిడిపి అభివృద్ధికి ప్రతి కార్యకర్తా కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇన్‌ఛార్జి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కోరారు. స్థానిక టిడిపి కార్యాలయంలో గురువారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. పార్టీకి వెన్నుపోటు పొడిచే కార్యకర్తలను సహించేది లేదన్నారు. కష్టపడి పనిచేసే వారికి ప్రత్యేక గుర్తింపు ఉంటుందని చెప్పారు. గ్రామాల్లో గ్రూపు రాజకీయాలు పక్కన బెట్టాలని సూచించారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు తన శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. ఎవరైనా తమ పార్టీలోకి వస్తామంటే సాదరంగా ఆహ్వానించాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు నాగిశెట్టి చిన్నమాలకొండయ్య, బత్తుల వెంకటాద్రి, పాములపాటి వెంకటనరసయ్య, పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, కోనంకి వెంకటకొండయ్య, షాను పాల్గొన్నారు.

బీసీ పథకాలపై అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి - వెలిగండ్ల

టిడిపి ప్రభుత్వం బీసీల అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిందని టిడిపి మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో బీసీ సెల్ అధ్యక్షులు పిన్నిక బాలకోటయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వస్తే బీసీలకు 50ఏళ్లకే పింఛన్ అమలు చేసి రూ.4వేలు అందజేస్తామని అన్నారు. కార్యక్రమంలో తెలుగు రైతు అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, చిలకల వెంకటేశ్వరరెడ్డి, మీనిగ కాశయ్య, కొండు విజయభాస్కర్‌రెడ్డి, కర్నాటి భాస్కర్‌రెడ్డి, సాన జైపాల్‌రెడ్డి, ఒంగోలు శీను, నాగరాజు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి - యర్రగొండపాలెం

మండలంలోని వీరభద్రాపురం, వెంకటాద్రిపాలెం గ్రామాల్లో గురువారం సార్డ్స్ బాల ప్రకాశం సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. సార్డ్స్ సంస్థ ఎపిఎం మందా మరియబాబు మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలనకు టోల్ ఫ్రీ నెంబర్ 1098కు ఫోన్ చేయాలని కోరారు. బాల్య వివాహాలు చేసినా, ప్రోత్సహించినా రెండేళ్ల జైలు శిక్షతో పాటు రూ.లక్ష నినాదాలతో తల్లిదండ్రుల్లో, విద్యార్థుల్లో అవగాహన కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో సార్డ్స్ సంస్థ ప్రతినిధి చిన్నబాబు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా విన్నకోట

ప్రజాశక్తి - బాపట్ల

బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా విన్నకోట సత్య ప్రసాద్ ఎన్నికయ్యారు. బార్ అసోసియేషన్ ఎన్నికలు గురువారం నిర్వహించారు. అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా విన్నకోట సత్యప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా లంబు సాంబయ్య ఎన్నికయ్యారు. ఓటింగ్ పద్ధతి ప్రకారం జరిగిన ఎన్నికల్లో విన్నకోట సత్యప్రసాద్ నాలుగో సారి అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. అసోసియేషన్‌కు సంబంధించి ఇతర కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఈనెల 24న ప్రకటించామని ఎన్నికల అధికారిగా వ్యవహరించిన న్యాయవాది బెజ్జం వెంకటేశ్వర్లు తెలిపారు.



విన్నకోట సత్యప్రసాద్

బాపట్ల : న్యాయవాద గుమాస్తాల సంఘం అధ్యక్షుడిగా ప్రత్తిపాటి రాజశేఖర్ ఎన్నికయ్యారు. న్యాయవాది గుమస్తాల సంఘం ఎన్నికలు గురువారం నిర్వహించారు. కార్యదర్శిగా అక్కల శాంకరీ, కోశాధి. కారిగా ఇమ్మడిశెట్టి వెంకట హరీష్, ఉపాధ్యక్షులుగా జాన్ వెస్లీ, సంయుక్త కార్యదర్శిగా కొండా ఏడుకొండలు ఎన్నికైనట్లు సంఘం నాయకులు తెలిపారు.




బెల్లం ఊట డ్రమ్ములతో పోలీసులు, ఎస్ఐ అజిత

బెల్లం ఊట ధ్వంసం

ప్రజాశక్తి - బాపట్ల

మండలంలోని స్టువర్టుపురం శివారు కుందేరు ప్రాంతంలో కాపుసార స్థావరాలపై పోలీసులు గురువారం దాడులు నిర్వహించారు. దాడుల్లో కాపుసారాకు ఉపయోగించే 500లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు వెదుళ్ళపల్లి ఎస్ఐ అజిత విలేకరులకు తెలిపారు. ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు బాపట్ల డిఎస్పి మురళీకృష్ణ పర్యవేక్షణలో బాపట్ల రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ హజరత్ బాబు ఆధ్వర్యంలో తమ సిబ్బందితో దాడులు చేసినట్లు తెలిపారు. నాటు సారాకు తయారీకి ఉపయోగించే ముడిపదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సారా తయారీకి సిద్ధంగా ఉంచిన బెల్లం ఊట ధ్వంసం చేసినట్లు తెలిపారు.



గజమాలతో సన్మానిస్తున్న సర్పంచ్ లక్ష్మి వెంకటేశ్వర్లు

సేవకుడిగా ఉంటా

ప్రజాశక్తి - కొనకనమిట్ల

నేను మీకు సేవకుడిగా ఉంటానే తప్ప ఎవరికి భారం కానని గిద్దలూరు ఎంఎల్‌ఎ, మార్కాపురం నియోజకవర్గ వైసిపి అభ్యర్థి అన్నా వెంకటరాంబాబు అన్నారు. మండలంలోని గనివెనపాడు గ్రామంలో గురువారం జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. గనివెనపాడు, వాగుమడుగు, బోడపాడు, రేగడిపల్లి, అంబాపురం బ్రహ్మంగారి ఆలయంలో పూజల అనంతరం ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. సర్పంచ్ లక్ష్మి వెంకటేశ్వర్లు ఆయనకు శాలువా కప్పి సన్మానించారు. ఎంపీపీ మోరబో యిన మురళీకష్ణ, జడ్‌పిటిసి అక్కిదాసరి ఏడుకొండలు, సర్పంచ్ లక్ష్మీ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ కోటయ్య, వైసిపి కన్వీనర్లు మోరా శంకర్‌రెడ్డి, సురవరపు వెంకటరెడ్డి, ఉడుముల గురవారెడ్డి, బైరెడ్డి కొండారెడ్డి, వాగుమడుగు సర్పంచి బుదాల కమలాకర్‌రావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిఐటియు సీనియర్ నాయకులు సిద్ధయ్య

ఎల్‌బిజి స్ఫూర్తితో

ప్రజాఉద్యమాలను బలోపేతం చేద్దాం

ఎల్‌బిజి వర్ధంతి కార్యక్రమంలో వక్తల పిలుపు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

లావు బాలగంగాధరరావు (ఎల్‌బిజి) స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను బలోపేతం చేద్దామని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ఎల్‌బిజి వర్ధంతి సందర్భంగా గురువారం ఒంగోలులో ఎల్‌బిజి భవన్‌లో ఎల్‌బిజి భవన్ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో నివాళి కార్యక్రమం జరిగింది. ఎల్‌బిజి చిత్రపటానికి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు జాలా అంజయ్య పూలమాలలు వేసి.. నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఎల్‌బిజి భవన్ నిర్వహణ కన్వీనర్ బి.రఘురాం అధ్యక్షత వహించారు. ఎల్‌బిజి జీవత విశేషాలు, ఉద్యమ అనుభవా లను సిఐటియు సీనియర్ నాయకులు వై.సిద్ధయ్య తెలియజేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్‌కె మాబు మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి జి శ్రీనివాసులు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి బాలకోటయ్య, డివైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి కెఎఫ్ బాబు, జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి తిరుపతయ్య, ఐద్వా జిల్లా కార్యదర్శి కె రమాదేవి, ఆవాజ్ నాయకులు ఎస్‌డి హుస్సేన్, జెవివి జిల్లా కార్యదర్శి జయప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

లైసెన్స్ ఆయుధాలు డిపాజిట్ చేయాలి

అధికారులకు కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో లైసెన్సులు కలిగిన ఆయుధాలను తిరిగి డిపాజిట్ చేయించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. కొత్తగా ఎలాంటి లైసెన్సులు మంజూరు చేయరాదని స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు లైసెన్స్‌డ్ ఆయుధాల డిపాజిట్, లైసెన్స్ లేని ఆయుధాలు, ఇతర పేలుడు పదార్థాల స్వాధీనం, వాటి రవాణాను అడ్డుకోవడం, వంటి అంశాలపైన జిల్లా ఎస్‌పి పి.పరమేశ్వర్‌రెడ్డి, ఇతర అధికారులతో కలిసి ఆయన గురువారం ప్రకాశం భవనంలోని తన ఛాంబర్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఏఎస్‌పి .కె. నాగేశ్వరరావు, డిఆర్‌ఓ ఆర్.శ్రీలత, జిల్లా జైలు సూపరింటెండెంట్ వరుణా రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

పోస్టల్ బ్యాలెట్‌కి దరఖాస్తు చేసుకోవాలి

ఒంగోలు కలెక్టరేట్: పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకోవాలనుకునే వారు ఏప్రిల్ 22వ తేదీ లోగా సంబంధిత నియోజకవర్గ రిటర్నింగ్ అధికారికి దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏఎస్ దినేష్ కుమార్ తెలిపారు. అత్యవసర సర్వీసులలో ఉండే 33 శాఖల ఉద్యోగులకు, సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించిన నేపథ్యంలో సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో గురువారం కలెక్టరేట్‌లోని స్పందన హాలులో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు. సమావేశంలో జిల్లా ఎస్‌పి పి.పరమేశ్వర్ రెడ్డి, ఏఎస్‌పి .కె.నాగేశ్వరరావు, డిఆర్‌ఓ ఆర్.శ్రీలత, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

తనిఖీలు ముమ్మరం చేయాలి

శింగరాయకొండ: జిల్లాలో ఉన్న బార్డర్ చెక్ పోస్టుల్లో తనిఖీలు ముమ్మరం చేయాలని. పోలింగ్ బూతులు వద్ద అన్ని వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ అన్నారు. గురువారం శింగరాయకొండలోని ప్రకాశం జిల్లా చెక్పోస్ట్ అయిన పెరల్ డిస్టలరీ వద్ద ఉన్న చెక్ పోస్ట్ ను పరిశీలించి అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసులు ద్వారా చెక్ పోస్ట్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పొరుగు జిల్లాల నుంచి ఎలాంటి వాహనాలు వచ్చినా తనిఖీ చేసే ఈ జిల్లాలోకి వచ్చే విధంగా చూడాలన్నారు. ప్రధానంగా రాత్రుల సమయంలో ఎక్కువ నిఘా పెంచాలని సూచించారు. అనంతరం శింగరాయకొండ ఏఆర్సి అండ్ జివిఆర్ ప్రభుత్వ పాఠశాలను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్న పోలింగ్ బూతులను పరిశీలించారు. కార్యక్రమంలో కొండేపి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఏ.కుమార్, తహశీల్దార్ ఎం.భవానీశంకర్, ఎంపిడిఒ నీరజ్ కుమారి, మండల విద్యాశాఖ అధికారులు బి.శివనారాయణ, ఆవుల శ్రీనివాసరావు, ఏఎస్‌ఓ శ్రీనివాసరావు, ఏఎస్‌ఐ మహబూబ్‌బాషా పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులకు అండగా ఉంటా..

ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని

ప్రజాశక్తి...ఒంగోలు సబర్బన్

తన చివరి శ్వాస వరకు ఆర్యవైశ్యులకు అండగా ఉంటానని, ఏ కష్టం వచ్చినా తోడుగా నిలుస్తానని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్ ఆధ్వర్యంలో ఒంగోలు నగరానికి చెందిన 200 మంది ఆర్యవైశ్యులు గురువారం వైసిపిలో చేరారు. వారికి బాలినేని శ్రీనివాసరెడ్డి, ఆయన కుమారుడు ప్రణీత్‌రెడ్డి వైసిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఒంగోలు నగరపాలక సంస్థ డిప్యూటి మేయర్ వేమూరి బుజ్జి, ఆర్యవైశ్య సంఘం నాయకులు జె కృష్ణ, కారంశెట్టి కిరణ్, తడపర్తి వాసు, మునగా కృష్ణారావు, మట్ట హర్ష వైసిపి నగర అధ్యక్షులు కటారి శంకర్ పాల్గొన్నారు.

శచీదేవి ప్రచారం



ప్రచారం చేస్తున్న శచీదేవి

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి సతీమణి శచిదేవి విజ్ఞప్తి చేశారు. ' మహిళలతో మమేకం..స్త్రీ శక్తితో శచిదేవి ' కార్యక్రమంలో భాగంగా గురువారం ఆమె యాభైవ డివిజన్ వెంకటేశ్వర కాలనీలో పర్యటించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ అంబటి ప్రసాదరావు పాల్గొన్నారు.

చెక్‌పోస్టు విధులకు బల్లికురవ ఎస్‌ఐ..

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బల్లికురవ ఎస్‌ఐ నాగశివారెడ్డిని పర్చూరు సమీపంలోని అన్నబొట్లవారిపాలెం వారి వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుకు అటాచ్ చేస్తూ జిల్లా ఎస్‌పి వకుల్‌జిందాల్ ఉత్తర్వులిచ్చారు. బల్లికురవలో సదరు ఎస్‌ఐ అనుసరించిన వైఖరి వివాదాస్పదమయింది. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చాక వైసిపి నేత ఒకరు ఎస్‌ఐని పోలీస్‌స్టేషన్‌లోనే సత్కరించినట్లు ఆరోపణలు వచ్చాయి. మండలంలోని ఉప్పుమాగులూరులో ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన గొడవలో టిడిపికి అనుకూలంగా ఉన్న వారిపై కేసు నమోదు చేశారని పలువురు మహిళలు జిల్లా ఎస్‌పికి ఫిర్యాదు చేశారు.దుకాణం వద్ద ఒక వృద్ధుడిని కొట్టారనే ఆరోపణలూ ఉన్నాయి. ఇలా పలు వరుస ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో బాపట్ల డిఎస్‌పి మురళీకృష్ణను విచారణ అధికారిగా జిల్లా ఎస్‌పి నియమించారు. విచారణ అనంతరం చెక్‌పోస్టు విధులకు బదిలీ చేస్తూ గురువారం ఉత్తర్వులిచ్చారు.

డాక్టర్ పివి ప్రసాద్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-చీరాల

ప్రముఖ సీనియర్ వైద్యులు, కళాంజలి సంస్థ అధ్యక్షులు, సరస్వతి హాస్పిటల్ ఎండీ డాక్టర్ పోలవరపు వెంకటప్రసాద్‌కు పలువురు గురువారం ఘనంగా నివాళులర్పించారు. కొత్తపేటలోని రావి సుబ్బారాయుడు కళ్యాణ మండపంలో డాక్టర్ పివి ప్రసాద్ సంస్మరణ సభ జరిగింది. కార్యక్రమానికి చీరాల తాజా మాజీ ఎమ్మెల్యే కరణం బలరామకష్ణమూర్తి, వైసీపీ నియోజవర్గ ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వైద్యులు హాజరై ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ డాక్టర్ పివి ప్రసాద్ సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయన హఠాత్తుగా మతి చెందడం బాధాకరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ శ్రీదేవి, శ్రీకాంత్, డాక్టర్ కొండలరావు, డాక్టర్ భవానీప్రసాద్, డాక్టర్ రామకృష్ణ హనుమాన్, డాక్టర్ సైజుల చౌదరి, డాక్టర్ అనీల్‌చౌదరి, డాక్టర్ గోరంట్ల సుబ్బారావు, డాక్టర్ గోరంట్ల రాజేష్, డాక్టర్ గోరంట్ల శ్రావణి, డాక్టర్ గోరంట్ల కష్ణ చైతన్య, ఏరియా వైద్యశాల సూపరిటెండెంట్ డాక్టర్ సుభాషిణి, డాక్టర్ పాల్, డాక్టర్ నాగేశ్వరావు, డాక్టర్ రాజు, డాక్టర్ ఫణి, డాక్టర్ సందీప్ పాల్గొన్నారు.



ప్రసాద్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బలరాం

గుండాయపాలెంలో నాగసత్యలత ప్రచారం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

నారీ కోసం – నాగ సత్యలతమ్మ కార్యక్రమం ఒంగోలు మండలం గుండాయిపాలెం గ్రామంలో గురువారం నిర్వహించారు. దామచర్ల నాగసత్యలత తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను ప్రజలకు అందజేశారు. కార్యక్రమంలో దామచర్ల జనార్ధనరావు కుమార్తెలు అనీషా లక్ష్మి, తనూజ లక్ష్మి పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న నాగసత్యలత

నెలాఖరులోపు పన్నులు చెల్లిస్తే వడ్డీ మాఫీ

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలు నగరపాలక సంస్థకు చెల్లించాల్సిన ఆస్తి పన్ను, ఖాళీ స్థలాల పన్ను బకాయిలను ఈ నెలాఖరులోపు ఏకమొత్తంలో చెల్లించిన వారికి ప్రభుత్వం వడ్డీ మాఫీ సౌకర్యం కల్పించిందని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం జస్వంతరావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. పన్ను చెల్లించడానికి 3 రోజులు మాత్రమే సమయం ఉన్నందున ప్రజలు ఈ అవశానాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈనెల 29న గుడ్ ఫ్రైడే, 31వతేది ఆదివారం సెలవు దినాలు అయినప్పటికీ పన్నులు చెల్లించడానికి కార్పొరేషన్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

కొండపిలో మంత్రి సురేష్ ప్రచారం

ప్రజాశక్తి-కొండపి

రాష్ట్ర మంత్రి, కొండపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ గురువారం నాడు కొండపి మండలంలోని పెట్లూరు, కోయవారిపాలెం, దాదానాయుడు పాలెం గ్రామాలలో 'పల్లెపల్లెకూ సురేష్ అన్న సిద్ధం' పేరుతో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ వైసిపి పాలనలో కొండపి నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు అభివృద్ధి చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కోటిలింగయ్య, జి.మురళి, బొక్కిసం సుబ్బారావు, బొక్కిసం ఉపేంద్రచౌదరి పాల్గొన్నారు.



ప్రచారంలో మంత్రి సురేష్

దామచర్ల సత్య ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలంలో గురువారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి దామచర్ల సత్యనారాయణ(సత్య) ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. పాకల, ఉల్లపాలెం, బింగినపల్లి, మూలగుంటపాడు గ్రామపంచాయతీలో ఆత్మీయ సమావేశాలు ఏర్పాటు చేశారు. అక్కడ ఉన్న తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా దామచర్ల సత్య మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైసీపీకి తగిన బుద్ధి చెప్పాలని సూచించారు. కార్యక్రమాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు వేల్పుల సింగయ్య, చీమకుర్తి కష్ణ, సన్నెబోయిన శ్రీనివాసులు నాయుడు, ఎస్.కె సందానేబాషా పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దామచర్ల సత్య

రెండు రోజుల వరకు నీళ్లివ్వలేం: సర్పంచ్

ప్రజాశక్తి-భట్టిప్రోలు

భట్టిప్రోలు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉన్న వాటర్ ట్యాంకుకు సంబంధించి మోటారు కాలిపోవడంతో తాగునీటి సమస్య తలెత్తింది. ఆ ప్రాంతంలో ప్రజలకు రెండు రోజుల వరకు తాగునీటిని విడుదల చేయలేమని గ్రామ సర్పంచ్ దారా రవికిరణమయ్యి తెలిపారు. భూగర్భ జలాలు పూర్తిస్థాయిలో అందకపోవటంతో అధిక లోడు పడి మోటార్లు కాలిపోతున్నాయన్నారు. నూతన మోటార్‌ని ఏర్పాటు చేసి తాగునీటిని విడుదల చేసే వరకు ప్రజలు పంచాయతీ అధికారులకు, సిబ్బందికి సహకరించాలని కోరారు.